




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


భద్రాద్రిలో నేటి నుంచి నవమి

## బ్రహ్మోత్సవాలు




ఆదివారం 30 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 13 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# పదేళ్లు కొడంగల్‌కే సీఎం సీటు

- దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- భూములు కోల్పోయిన కుటుంబాలకు 2 ఉద్యోగాలు
- అంబేద్కర్‌ను అవమానించిన షా
- బీసీలకు బీజేపీ వ్యతిరేకం
- హిందూ ముస్లింలు ఏకమై
- దేశాన్ని కాపాడాలి: సీఎం రేవంత్
- కొడంగల్‌లో ముఖ్యమంత్రి పర్యటన

**కొడంగల్/వికారాబాద్, మార్చి 29 (అక్షరం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి కుర్చీ.. పదేళ్లపాటు కొడంగల్‌కే ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్లలో కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదుద్దుతానన్నారు. పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు ఎకరాకు రూ.20 లక్షలు, 150 గజాల ఇంటిస్థలంతోపాటు కుటుంబంలో ఇద్దరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రూ.10 వేల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వచ్చే ఐదేళ్లలో మరో రూ.10 వేల కోట్ల పనులు చేపడతామని చెప్పారు. శనివారం తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం పర్యటించారు.






## నేడు హుజూర్‌నగర్‌లో ప్రారంభించనున్న సీఎం

## 50 వేల మందితో సభ.. ఏర్పాట్లను పరిశీలించిన ఉత్తమ్

## ఏప్రిల్ నుంచి 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ

నల్లగొండ/హుజూర్‌నగర్, మార్చి 29 (అక్షరం న్యూస్): రేషన్‌కార్డులు కలిగిన పేదలకు ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే పథకం ఉగాది పండుగ రోజు శ్రీకారం చుట్టుకోనుంది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఇందుకు వేదిక కానుంది. ఆదివారం సాయంత్రం ఇక్కడ నిర్వహించే సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకోసం పట్టణంలోని వై-జంక్షన్ నుంచి రామస్వామిగుట్టకు వెళ్లే దారిలో సన్నబియ్యం ప్రారంభోత్సవ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సభకు హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల నుంచి సుమారు 50 వేల మందిని తరలించేలా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్‌తో కలిసి హెలికాప్టర్‌లో హుజూర్‌నగర్‌లోని రామస్వామిగుట్ట వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో మంత్రితో కలిసి నిర్మాణంలో ఉన్న మోడల్‌కాలనీలోని 2,150 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను పరిశీలిస్తారు. అనంతరం నేరుగా సభావేదిక వద్దకు చేరుకొని సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తారు.






# తెలంగాణకు ఫుల్ 'పవర్'

- డిప్యూటీ సీఎం భట్టి
- విరామం లేకుండా విద్యుత్ సప్లయ్
- విద్యుత్ వనరుల విస్తరణలో తెలంగాణ ముందడుగు
- గ్రీన్ పవర్ లక్ష్యసాధనలో హిమాచల్ ప్రదేశ్‌తో ఎంవోయూ
- పెరిగిన డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ కోసం ఒప్పందాలు
- జల విద్యుత్‌తో విశ్వసనీయత, ఆర్థికంగా ఎంతో మేలు
- స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ :(అక్షరం న్యూస్)** తెలంగాణలో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కు, ఆ రాష్ట్ర అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం,




# పదేళ్లు కొడంగల్‌కే సీఎం సీటు

సాయంత్రం కొడంగల్‌లోని శ్రీ మహాలక్ష్మీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక ముస్లింలకు సీఎం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం రాత్రి కొడంగల్‌లోని తన నివాసంలో నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో రేవంత్ మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంటు సాక్షిగా బీఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా, మహాత్మాగాంధీని చంపిన వారిని ప్రోత్సహించేలా మాట్లాడడం దారుణమన్నారు. వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సమావేశాలు నిర్వహించి ఆయన స్ఫూర్తి చాటాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు.

కొడంగల్ ప్రజలిచ్చిన శక్తితోనే..

కొడంగల్ ప్రాంత ప్రజలు ఇచ్చిన శక్తితోనే తాను ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీకి వస్తే కొడంగల్ వ్యక్తిగా తాను మాట్లాడితే మాట పడాల్సి వస్తుందనే మాజీ సీఎం కేసీఆర్ సభకు రావడం లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తరఫున అసెంబ్లీకి వచ్చిన వారికి ఓనమాలు కూడా రావని అన్నారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్‌కు రావడంతో కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. కొడంగల్‌ను ఎలాగైనా దెబ్బతీయాలనే లక్ష్యంతో రైతులను రెచ్చగొట్టి పరిశ్రమలను అడ్డుకునేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీఎం హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి తెలంగాణను కాపాడుకునే బాధ్యతను తాను తీసుకుంటానని, కొడంగల్ ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు. తనను లగచర్లకు వెళ్లాలంటూ అసెంబ్లీలో కేటీఆర్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, త్వరలోనే లగచర్లలో సమావేశం నిర్వహించి రైతులతో మాట్లాడతానన్నారు. కొడంగల్ ప్రాంతంలో ఎకరా భూమి ధర కోటి రూపాయల వరకు పెరగడమే తన ఆకాంక్ష అని ప్రకటించారు.

ఒక్క సంతకంతో అన్నీ కొడంగల్‌కు..

"నేను ఉన్నంతవరకు కొడంగల్‌లో అభివృద్ధి పనుల కోసం మీరు ఎవరి వద్దకో వెళ్లి బిక్షం అడగాల్సిన పనిలేదు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయి. పనుల కోసం మీరు హైదరాబాద్‌కు రావాల్సిన పని లేదు. చిట్టీ రాసి పంపిస్తే 24 గంటల్లో నేనే వచ్చి కొడంగల్‌కు ఏ పనులు కావాలో అవన్నీ పూర్తి చేయిస్తాను" ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సందర్భంగా వారినుద్దేశించి సీఎం మాట్లాడారు. గత 15 ఏళ్లుగా మంచికి, చెడుకు ఇక్కడి ముస్లింలు తనకు అండగా ఉన్నారని తెలిపారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి 25 శాతం కేటాయించామని గుర్తు చేశారు. దేశంలో ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్సేనని తెలిపారు. మతోన్మాద పార్టీలకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుంటుందన్నారు. హిందూ, ముస్లింలు ఏకమై దేశాన్ని రక్షించాలని భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఆ దిశగా తాము కృషి చేస్తూ ఉంటే, ఎన్నికల్లో గెలుపొందడానికి కొందరు మనలో మనకు విబేధాలు సృష్టించి లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలను సాగనివ్వబోమన్నారు.

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని శ్రీ మహాలక్ష్మీవేంకటేశ్వరస్వామిని శనివారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం మొదట శ్రీ భూవరాహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ప్రదక్షిణగా వెళ్లి ప్రభుత్వం తరఫున స్వామివారికి సమర్పించారు. అనంతరం యాగశాలలో ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆస్థాన మండపంలో వేద పండితులు, అర్చకులు తీర్థ ప్రసాదాలు, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన స్వామి వారి శేషవస్త్రాలను సీఎం రేవంత్‌రెడ్డికి బహూకరించి ఆశీర్వదించారు. దేవాలయ ధర్మకర్తలు శ్రీవేంకటేశ్వరస్వామి ఫొటో, వస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

## తెలంగాణకు ఫుల్ 'పవర్'

ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు భద్రతను పెంచుకునే అంశానికి కట్టుబడి ఉందన్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రతిపాదిత ప్రాజెక్టులు సెలి (400 మెగావాట్లు), మేయర్ (120 మెగావాట్లు)స్వచ్ఛమైన, ఆర్థికంగా మేలైన, విశ్వసనీయమైన విద్యుత్తు ను పొందడంలో ఉపకరిస్తాయని అభివర్ణించారు. జల విద్యుత్తు అత్యంత విశ్వసనీయమైన గ్రీన్ పవర్. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది, అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉండగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తుందని వివరించారు.

జలవనరులకు కొదవలేని హిమాచల్‌ప్రదేశ్..

హిమాచల్ ప్రదేశ్ హిమాలయ పరివాహక నదులతో నిండి ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9నుంచి 10 నెలల పాటు నిరంతరం హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. హిమాచల్ తో పోలిస్తే దక్షిణ భారతదేశ నదులపై హై డల్ విద్యుత్ ఉత్పత్తి కాలం పరిమితంగా ఉంటుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ సహజ వనరులను వినియోగించుకుని తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, నమ్మకమైన, పర్యావరణ హిత విద్యుత్ అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ ఒప్పందం ముందుకు తీసుకెళుతుందన్నారు.

నామినేషన్ విధానంలో చేపట్టిన జెన్‌కో..

ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ విధానంలో చేపడుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ పవర్ వాటాను పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. భారతదేశ విద్యుత్ రంగంలో, అంతర్రాష్ట్ర సహకారానికి హిమాచల్ ఒప్పందం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో తోడ్పాటును అందించడమే కాకుండా హిమాచల్ ప్రదేశ్ హైడ్రో ఎలక్ట్రిక్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సహాయపడుతుందన్నారు. ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకి, జెన్కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

**17 మంది మావోయిస్టుల మృతి**
**సుకుమా జిల్లాలోని అడవుల్లో ఘటన**
**మృతుల్లో 11 మంది మహిళలు**
**గాయపడ్డ నలుగురు డీఆర్‌జీ జవాన్లు**
**మావోయిస్టులు లొంగిపోవాలి: అమిత్ షా**
**15 మంది మావోయిస్టుల లొంగుబాటు**



**చర్ల/చింతూరు, మార్చి 29 (అక్షరం న్యూస్):**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. తొమ్మిది రోజుల క్రితం ఈ నెల 20న బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌ను మరువక ముందే శనివారం మరో ఘటన చోటుచేసుకుంది. సుక్మా జిల్లా కెర్లపాల్ పోలీసస్టేషన్ పరిధిలోని ఉప్పంపల్లిలో శనివారం ఉదయం 8 గంటల సమయంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 17 మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో 11 మంది మహిళలు ఉన్నారు. మృతుల్లో దర్బా డివిజన్ కమిటీ కార్యదర్శి, ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యుడు కుహ్దామి జగదీశ్ అలియాస్ బుద్రా కూడా ఉన్నాడు. ఇతనిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. కాగా, ఎదురుకాల్పుల్లో నలుగురు జవాన్లకు కూడా గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురు డీఆర్‌జీ, మరొకరు సీఆర్‌పీఎఫ్ జవాను ఉన్నారు. గాయపడ్డ జవాన్ల పరిస్థితి నిలకడగా ఉందని బస్తర్ రేంజ్ మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ఐజీ సందర్‌రాజ్ తెలిపారు. గాయపడ్డ జవాన్లను హెలికాప్టర్‌లో రాయపూర్ ఆస్పత్రికి తరలించారు. 17 మంది మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పంపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో డీఆర్‌జీ, 159 బెటాలియన్‌కు చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్లు అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య ఎదురుకాల్పులు జరిగి 17 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాగా, శనివారం సాయంత్రం వరకు మృతుల్లో ఏడుగురిని గుర్తించినట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.

ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన దర్బా డివిజన్ కమిటీ కార్యదర్శి జగదీశ్ స్వస్థలం సుకుమా జిల్లా కుకనార్ గ్రామం. 2013లో 30 మంది కాంగ్రెస్ నాయకులను హత్య చేసిన ఘటన, 2023లో జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేసి 10 మందిని హత్య చేసిన ఘటనల్లో జగదీశ్ నిందితుడు. కాగా,ఛత్తీస్‌గఢ్‌లో ఒకే నెలలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. మార్చి 20న బీజాపూర్ జిల్లా గంగలూరు అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు మృతి చెందగా.. తాజా ఎన్‌కౌంటర్‌లో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది మహిళలు ఉన్నారు. వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఇకనైనా మావోయిస్టులు లొంగిపోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. మరోవైపు,ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో శనివారం 15 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. ఇదిలా ఉండగా, బీజాపూర్ జిల్లాలోనే జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

ఎన్‌కౌంటర్ బూటకం

ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్ గడ్డం, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు ఆరోపించారు. దండకారణ్యంలో నరమేధం ఆపాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

## బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం:ముస్లిం నేతలు

విజయవాడ(ధర్నాచౌక్), మార్చి 29: వక్ఫ్ ఆస్తులను ఆక్రమించేందుకు రూపొందించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024 రాజ్యాంగ విరుద్ధమని, ఈ బిల్లును అడ్డుకోవాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలిద్ సైఫుల్లా రెహమాని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో విజయవాడ ?ధర్నాచౌక్‌లో శనివారం మహాధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా 50 మిలియన్లకు పైగా ముస్లింలు పార్లమెంటరీ సంఘానికి (జేపీసీ)కు ఈ మెయిల్స్ పంపామని తెలిపారు. అఖిల భారత ముస్లిం వ్యక్తిగత చట్ట మండలి ఇతర జాతీయ, రాష్ట్రస్థాయి ముస్లిం సంస్థలతో నాయకులతో కలిసి ఈ బిల్లుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసిందని చెప్పారు. ముస్లిం సమాజంతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకువెళు_ందని ధ్వజమెత్తారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా ఫజ్లుర్ రహీమ్ ముజద్దీద్ మాట్లాడుతూ వక్ఫ్ పరిరక్షణ ముస్లింల విశ్వాసానికి సంబంధించిన అంశమన్నారు. ఈ బిల్లు వల్ల కలిగే నష్టాలను సీఎం చంద్రబాబుకు వివరిస్తామని తెలిపారు.



## పండుగకు సన్నబియ్యం



అనంతరం సభను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తదితరులు ప్రసంగిస్తారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన హుజూర్‌నగర్, పాలకవీడు, నేరేడుచర్ల, కోదాడలో సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ సభకు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సభావేదిక నిర్మిస్తున్న ప్రాంతాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. సన్నబియ్యం పథకం కోసం వానాకాలం సీజన్‌లో సైతం సన్నధాన్యానికి కనీస మద్దతు ధరకు తోడు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 89.73 లక్షల రేషన్‌కార్డులు ఉండగా, 2.80 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. వీరితో పాటు కొత్తగా రేషన్‌కార్డుల కోసం మరో 30 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటికీ కలిపి ఏప్రిల్ నుంచి 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. మంత్రి వెంట మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ, సూర్యాపేట కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్, ఎస్పీ నరసింహ ఉన్నారు.

భద్రాద్రిలో నేటి నుంచి నవమి

## బ్రహ్మోత్సవాలు

**భద్రాచలం, మార్చి 29 (అక్షరం న్యూస్):**
భద్రాచలంలో ఆదివారం వసంతపక్ష ప్రయుక్త నవహ్నిక శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుంది. ఈ నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఏప్రి ల్ 2న ధ్వజపట లేఖనం, 3న గరుఢాదివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు, 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారం భం కానుంది.ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించనున్నారు.

## హెచ్‌సీయూలో ఉద్రిక్తత

క్యాంప్‌సలో భారీగా పోలీసుల మోహరింపు



**రాయదుర్గం, మార్చి 29 (అక్షరం న్యూస్):**
యూనివర్సిటీ భూములను వేలం వేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులు శనివారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో వర్సిటీ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయకుండా విద్యార్థిసంఘం నేతలను, విద్యార్థులను నెట్టివేయడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ తోపులాటలో కొందరు విద్యార్థులు స్పృహ కోల్పోగా, మరికొందరికి గాయాలయ్యాయి. పోలీసుల ప్రయత్నాలను తిప్పికొడుతూ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.
ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థి సంఘం నేతలు మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తమపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఖజానా లోటును పూడ్చుకోవడానికి, ప్రైవేట్ వ్యక్తులకు హెచ్‌సీయూ భూములు కట్టబెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులను గుంటనక్కలు అని రేవంత్ అనడం సరికాదని, ఆయన తన భాష మార్చుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి లోకానికి సీఎం తక్షణం క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. హెచ్‌సీయూ భూములను వేలం వేయాలన్న నిర్ణయాన్ని రేవంత్ సర్కార్ ఉపసంహరించుకునే వరకూ పోరాటం సాగుతుందని విద్యార్థి నేతలు పేర్కొన్నారు.

## డీజీపీ జితేందర్‌తో ఎస్‌హెచ్‌ఓ ల భేటీ పునః ప్రారంభం

**హైదరాబాద్ మార్చి 29 (అక్షరం న్యూస్):**
ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించేందుకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ చేపట్టిన వినూత్న కార్యక్రమం "ఎస్‌హెచ్‌ఓ భేటీ " శనివారం పునః ప్రారంభమైంది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా బందోబస్తు చేసేందుకు తాత్కాలికంగా విరామం ఇచ్చారు.ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడమే కాకుండా, పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించడం ఆయన ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా శనివారం నాడు డిజిపి కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి దాదాపు 36 మంది పోలీసు అధికారులు(ఇన్స్పెక్టర్లు/ఎస్సైలు) శిక్షణకు హాజరయ్యారు.ఈ సందర్భంగా డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ%%. పోలీసు వ్యవస్థలో స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ట స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందన్నారు. బాధితులకు న్యాయం చేసేందుకు ఎస్ హెచ్ ఓ లు కృషి చేయాలి అన్నారు.రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుండి కొంతమంది పోలీసు అధికారులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు.. దశలవారీగా ఈ శిక్షణ రాష్ట్రంలోని పోలీసు అధికారులు అందరికీ ఇవ్వాలని డిజిపి నిర్ణయించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో, డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ స్వయంగా పాల్గొని, విధానాలు, ముఖ్యమైన అంశాలపై అధికారులతో ప్రత్యక్షంగా చర్చించారు.డిజిపి కార్యాలయంలో జరిగినఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ(శాంతి భద్రతలు) మహేష్ ఎం భగవత్ ఐపీఎస్, శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో... ప్రతిరోజూ పండగే..

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 29/అక్షరం న్యూస్ - :**

తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగ రోజే అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గడిచిన 15 నెలల కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేసిన పాలనపై తెలంగాణ ప్రజలందరూ సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు, రూ. 500కే గ్యాస్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు బంధుతో పాటు సన్నాలకు బోనస్ కల్పించిన ఘనత తమదేనన్నారు. ఇళ్లు లేని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా మంజూరు చేస్తూ వస్తున్నామని దీనిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తాజాగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువవికాస్ పేరుతో రూ. 50 వేల నుంచి రూ.4 లక్షల రుణం ఇచ్చే పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లోని సుమారు 5 లక్షల మందికి పైగా యువతకు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ విశ్వావసు నామ' సంవత్సరంలోనూ ఇదే రకమైన పాలనను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దరిచేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.



## జిల్లా ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 29/అక్షరం న్యూస్ -**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజల జీవితాలు ఉగాది పచ్చడిలా షడ్రుచులతో నిండాలని, ప్రతి ఒక్కరూ ఈ తెలుగు నూతన సంవత్సర ఆరంభాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 29/అక్షరం న్యూస్ -**



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజల జీవితాలు ఉగాది పచ్చడిలా షడ్రుచులతో నిండాలని, అందరూ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన...

**రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**జాతీయ రహదారుల నిర్మాణంతో**
**ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు..**
**భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ**
**నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు..**
**ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా..**
**ఖమ్మం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులపై మీడియా సమావేశం**
**నిర్వహించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)**

ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు. అమరావతి– భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని,హైదరాబాద్ - ఇల్లెందు - భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం– ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహరావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి ...

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.**



**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / మార్చ్ 29/ అక్షరం లీగల్ న్యూస్ -**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ క్షణికావేశం లో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం గడపాల్సి వస్తుందని తద్వారా తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

## సుస్థిర వ్యవసాయం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ఓదెల/ పెద్దపల్లి మార్చ్ 29(అక్షరం న్యూస్)**


ఓదెల మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సుస్థిర వ్యవసాయం మరియు పర్యావరణ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఇక్రిశాట్ లో వృత్తాంతం శిక్షణ చేసిన నూగూరు సాయిచందన్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

భావి తరాలకు సుస్థితరమైన వ్యవసాయం అందించడంలో ఎలాంటి మెలకువలు పాటించాలో విద్యార్థులకు వివరించారు. కృత్రిమ రసాయన ఎరువులు వాడడంవల్ల కలిగే నష్టాలు, వర్మి కంపోస్టు యొక్క ఉపయోగాలు, తయారీ విధానం, భావితరాలకు ఆహార కొరత లేకుండా రైతులు అవలంభించే విధానాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అఅన్నారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, మాట్లాడుతూ సత్వర లాభాల కోసం ఆశించకుండా ప్రతి ఒక్కరూ భావి తరాలకు సుస్థిరమైన వ్యవసాయాన్ని అందించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య, శ్రీనివాస్,. జైపాల్ రెడ్డి, . రమేష్, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, రవి, తోట రవిందర్, పద్మావతి, హరికృష్ణ, సుజన, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు ముందుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలి....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
**ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)**



ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ముందుగా పేదలకు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ లో టి.యు.ఎఫ్.ఐ.డి. సి. నిధులు కోటి రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రఘునాథ పాలెం మండలం వి.వి. పాలెంలో వివి పాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ నుండి ఇల్లందు - వైరా బైపాస్ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వివి పాలెం గ్రామం ఎస్.సి. కాలనీ నందు సి.ఆర్.ఆర్. నిధులు 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అవకాశం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులలో ప్రజల సహకారం అవసరమని, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ గా ఉన్నారని, ఆయనతో మనం మరిన్ని కార్యక్రమాలు చేయించుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజి వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ నివేదిక పంపామని అన్నారు. ఖమ్మం నగరం చుట్టు చేపట్టిన జాతీయ రహదారులు పూర్తి చేసుకుంటే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని మంత్రి తెలిపారు.అర్హులకు భూ పట్టాలను ఆర్డిఓతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించు కోవాలని అన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను మండల అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మొదటి దశలో పేదలను ఎంపిక చేసి ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, దశల వారీగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు. శ్రీరామ్ హిల్స్ లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేశామని, వారం రోజులలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడీయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్ లో నగరానికి ఆకర్షణీయంగా క్లాక్ టవర్ నిర్మాణానికి
ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారిశుధ్య నిర్వహణ, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.
ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు పాత్ర పోషించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రానైట్ సబ్సిడీ రూ. 19 కోట్ల విడుదలకు సంబంధించిప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు హరినాథ బాబు, యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వైరా అల్ ఫలాహ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో "రంజాన్ "తోఫా "కిట్లు పంపిణీ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 29 (అక్షరంన్యూస్)**

రంజాన్ పండుగను పురస్కరించుకొని వైరా అల్ ఫలాహ్ యూత్ కమిటీలి ఆధ్వర్యంలో నిరుపేదలైన మైనారిటీ ముస్లింలకు 1500 రూపాయలు విలువచేసే46 కిట్టు బియ్యం 15 కేజీలు నిత్యవసర సరుకులు తో పాటు 500 రూపాయలు నగదు అందజేయడం జరిగినదని అల్ఫలాహ్ యూత్ కమిటీ అధ్యక్షులు షేక్ రిజ్వాన్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఫిరోజ్ ఖురేషి మహమ్మద్ రహీం ఖురైషి, మస్జిద మౌలానా, షేక్ సలీం, మున్న, షేక్ రహమతుల్లా, మహమ్మద్ యాసిన్ మహమ్మద్ ముస్తఫా మొహమ్మద్ సాదిక్ పఠాన్ సలీం షేక్ లైకుద్దీన్, తదితరుల సహకారంతో అందజేశామని కమిటీ అధ్యక్షులు తెలిపారు.



# విద్యుత్ వనరుల విస్తరణ, గ్రీన్ పవర్ లక్ష్యసాధనలో హిమాచల్ ఒప్పందం గొప్ప ముందడుగు ..



జల విద్యుత్ తో విశ్వసనీయత, ఆర్థికంగా మేలు.

డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్ తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో



ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు ఆ రాష్ట్ర అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు భద్రతను పెంచుకునే అంశానికి కట్టుబడి ఉందని తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రతిపాదిత ప్రాజెక్టులు సెలి (400 మెగావాట్లు), మేయర్ (120 మెగావాట్లు)స్వచ్ఛమైన, ఆర్థికంగా మేలైన, విశ్వసనీయమైన విద్యుత్తు ను పొందడంలో ఉపకరిస్తాయని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో దేశం బలోపేతం

### బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)

దేశవ్యాప్తంగా ఏకకాలిక ఎన్నికల సంస్కరణల కార్యశాల భాగంగా ఈరోజు మధిర బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ అధ్యక్షన జరిగిన మధిర మండల , టౌన్ కార్యశాలకు ముఖ్య అతిధి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంపద దుర్వినియోగం కాకుండ, అధికారుల సమయం వృధాకాకుండ మరియు దేశ%శీ% ఆర్ధికంగా బలపడటం, పరిపాలన పై దృష్టి, వంటి ఇంకా అనేక విధాలుగా భావితరాల భవిష్యత్ కోసం

వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా సాధ్యం అవుతుంది అని అన్నారు.దేశ అభివృద్ధి సాధ్యం అవుతుంది. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతుతాయి అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ

దేశ అభివృద్ధి ద్యేయం గా పని చేస్తున్నారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చటం లో వైఫల్యం చెందింది అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులును నాయకులు శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, మండల అధ్యక్షులు గుండా



చంద్రశేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్,గద్దం శ్రీహరి,జి వేణు, చిట్యాల శేషు, మాధవ సాయి, మాదిరాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం

### రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు

మంథని : సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, చట్టానికి లోబడి అధికారులంతా జవాబుదారి తనంతో పనిచేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ%జొ% ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డీఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారీతనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

మండల కేంద్రాల్లో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతిరోజూ వేలాది మంది మహిళలు వినియోగించు కుంటున్నారన్నారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500ల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేశామన్నారు.



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మంథనిలో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, రూ.30లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని ఇంచార్జి తహసీల్దార్ గిరి, తహసీల్దార్ లు ఎస్ఈపి ఆర్ కే చక్రవర్తి, ఈఈ పి పి ఆర్.గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టిఏ మెంబర్ సురేష్, మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బానయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, సీనియర్ నాయకులు శశభూషణ్ కాచే, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, సీనియర్ నాయకులు కుడుదుల వెంకన్న, గోటికారి కిషన్ జి, ఒడ్నాల శ్రీనివాస్, యువజన మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు ఎరుకల ప్రవీణ్, ఆకుల కిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సుర్రుమంటున్న సూరీడు..!

### కుమరం భీం జిల్లాలో 41.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

**కరీంనగర్, మార్చి 29 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో ఎండ తీవ్రత బాగా పెరిగింది. శనివారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి, కెరమెరి మండలాల్లో 41.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదవగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 41.4 డిగ్రీలు, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో 41.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. వనపర్తి జిల్లాలోని కొత్తకోట, అమరచింత మండలాల్లో 41.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవగా, గద్వాల జిల్లాలోని ఖిల్లా ఘణపూర్‌లో 40.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.



మహబూబ్‌నగర్‌లో 39.9, నాగర్‌కర్నూల్ జిల్లాలో 39, నారాయణపేట జిల్లాలో 38 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో అత్యల్పంగా 39.6 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయినట్లు తెలిపింది. రాగల రెండు రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగా కొనసాగే అవకాశముందని, ఆ తర్వాత క్రమేపి 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశముందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణంగా మార్చి నెలాఖరు నాటికి 38-39.5 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావాల్సి ఉండగా.. ఈ సారి ఇప్పటికే సాధారణం కంటే రెండు డిగ్రీలు మేర ఎక్కువ ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి.

## మేడే సందర్భంగా అందించే పురస్కారాల కొరకు నామినేషన్ ఫారాలను సమర్పించాలి .....

### ఉప కార్మిక కమీషనర్ విజయభాస్కర్ రెడ్డి ఏప్రిల్ 10లోగా నామినేషన్ ఫారాలను సమర్పించాలి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)**

మే డే సందర్భంగా అందించే శ్రమ శక్తి, పారిశ్రామిక ఉత్తమ యాజమాన్య పురస్కారాల కొరకు ఏప్రిల్ 10 వ తేదీలోగానామినేషన్ ఫారాలను సమర్పించాలని ఉప కార్మిక కమిషనర్ కే. విజయభాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్మికుల కృషిని గౌరవించడం, సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలను ప్రోత్సహించడం కోసం కార్మిక శాఖ ద్వారా ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మే డే ఉత్సవం ఈ ఏడాది కూడా 2025 మే 1వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందించిన కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులకు ప్రతిష్టాత్మక శ్రమ శక్తి పురస్కారాలు ప్రదానం చేయబడతాయని, ట్రేడ్ యూనియన్లతో, కార్మికులతో సఖ్యతను పరిరక్షించి, రాష్ట్ర ప్రగతికి విశేషంగా సహకరించిన చిన్న, మధ్య, పెద్ద తరహా పారిశ్రామిక యాజమాన్యాలకు ఉత్తమ యాజమాన్య పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, యాజమాన్యాలు ఖమ్మం ఉప కార్మిక కమీషనర్ కార్యాలయం నుండి నామినేషన్ ఫారాలు పొంది, సంబంధిత పత్రాలతో కలిపి ఏప్రిల్ 10వ తేదీ లోపు తిరిగి సమర్పించాలని, నామినేషన్ ప్రక్రియ, ఇతర వివరాల కోసం ఖమ్మం ఉప కార్మిక కమిషనర్ కార్యాలయంలో సంప్రదించాలని ఉప కార్మిక కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అరుణాచలేశ్వరుడిని దర్శించుకున్న...టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (అక్షరంన్యూస్)**

అరుణాచలం లో గిరి ప్రదక్షిణ చేసి అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పొంగులేటి, మువ్వా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో చలివేంద్రం

### ప్రారంభించిన సెక్రటరీ వెంకటేశ్వర్లు..







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ మార్చి 29 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలెవరు తాగునీటికీ ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు సెక్రటరీ తెలిపారు. ఈ సందర్భంగా సెక్రటరీ వెంకటేశ్వర్ల కి అన్నారుగూడెం గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జవహర్‌నగర్ పరిధిలో ఇళ్ల కూల్చివేత

**బిట్స్ పిలానీ, మార్చి 29 (అక్షరంన్యూస్)**

"గ్రామాల్లో పనులు లేక పొట్ట చేత పట్టుకుని వలస వచ్చాం. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే చిన్న రేకుల షెడ్లు కట్టుకుని ఉంటున్నాం. ప్రభుత్వానికి ఇంటి పన్ను కూడా కడుతున్నాం. మీకు దండం పెడతాం.. సారూ.. మా ఇళ్లను కూల్చొద్దు" అని హైదరా బాద్ శివారు జవహర్‌నగర్ పరిధిలోని పలు కాలనీల వాసులు రెవెన్యూ అధికారులను వేడుకున్నారు. కళ్లముందే ఇళ్లను కూలగొడుతుండటంతో యజమానులు అధికారులను అడ్డుకున్నారు.

దీంతో కార్పొరేషన్ పరిధిలో శనివారం ఉద్రిక్తత నెలకొంది. కాప్రా మండలం జవహర్‌నగర్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్, బీజేఆర్ నగర్, సంతోషనగర్, లక్ష్మీ నరసింహస్వామి కమాన్ ఎదురుగా ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇళ్లు, ఇతర నిర్మాణాలను తహసీల్దార్ సుచరిత ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. దీంతో పండగ పూట చిన్న పిల్లలను తీసుకొని ఎక్కడికి వెళ్లాలని స్థానికులు అధికారులను ప్రశ్నించారు.

## ముస్లిం సోదరులకు.. ఆర్ఎంపి వైద్యుడు ఇఫ్తార్ విందు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, మార్చి 29 అక్షరం న్యూస్:**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం మండలంలోని ఆర్ఎంపి వైద్యుడు కుమార్ శనివారం మండల కేంద్రంలోని మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆర్ఎంపి వైద్యుడు కుమార్ మాట్లాడుతూ హిందూ ముస్లింలు కులాలకు మతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు డాక్టర్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి రహీం, మునీర్, తాజుద్దీన్, గోరేమియా, రాజ మహమ్మద్, హుస్సేన్, ఖదీర్, అబ్దుల్లా, సాజిద్, పాల్గొన్నారు

## పేద కుటుంబాలకు పెద్ద కొడుకుగా అండగా ఉంటా పరకాల బీజేపీ రాష్ట్ర నాయకుడు:డా. కాళీ ప్రసాద్





**హన్మకొండ జిల్లా/పరకాల నియోజకవర్గం/అక్షరం న్యూస్:**
పరకాల నియోజకవర్గం నడికూడ మండల్ కంటాత్మకూర్ గ్రామానికి చెందిన ఆకుల కేశవ్ గౌడ్ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించగా అతని చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసినాడు. అనంతరం పరకాల పట్టనం లో ఇటీవల కాలం లో అనారోగ్యంతో స్వర్గస్తులైన పరకాల మాజీ కార్యదర్శి కుంటమల్ల గణేష్ తండ్రి కుంటమల్ల నాగభూషణం, పరకాల ప్రముఖ వ్యాపారవేత్త లికన్నోజు శరత్ కుమార్, తండ్రి కన్నోజు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించి సానుభూతి తెలియజేసి బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కారిక్రమంలో రౌండు గ్రామాల నాయకులు పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, పరకాల వార్డ్ కౌన్సెలర్ కొలనుపక భద్రయ్య, కుక్కల విజయ్ కుమార్, సంగా పురుషోత్తం, దంచనాదుల సత్యనారాయణ, మెంతుల సురేష్, నడికూడ మండల్ అధ్యక్షులు ఎరుకల దివాకర్, కంతాత్మకూరు మాజీ సర్పంచ్ శివకుమార్ ,సల్పుల సురేష్ ,సుధీర్ కుమారస్వామి స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ ప్రజలకు విశ్వావసు

## నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి / ( అక్షరంన్యూస్) మార్చి 29 :**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాది పచ్చడితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని, రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని అన్నారు. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని, వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్ధించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు. రానున్న నూతన సంవత్సరంలో దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తీసుకువచ్చే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు

## సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం..

### – ట్రై సైకిళ్ల పంపిణీలో తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)**
నేలకొండపల్లి : చేతన ఫౌండేషన్ వారు సమాజానికి ఎంతో ఉపయోగపడే కార్యక్రమం చేపట్టారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లిలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో స్వార్ధంతో కూడుకున్న ఆలోచనలు ఉన్నాయి. అలాంటి సమయంలో చేతన ఫౌండేషన్ వారు సొంతంగా విరాళాలు సేకరించి వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం అభినదనీయమని కొనియాడారు. ప్రతి మనిషి తన వంతు బాధ్యతగా సమాజానికి ఏం చేయాలో ఆలోచించాలని సూచించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి కి నిరసనగా కూసుమంచి మండల పాస్టర్ ఫెలోషిప్ శాంతి ర్యాలీ .




**.ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)**
పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కి నిరసనగా శాంతి కూసుమంచి మండల పాస్టర్స్ ర్యాలీ నిర్వహించారు. కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి మండల కమిటీ సంఘ కాపరుల ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న క్రైస్తవ సోదరి సోదరుల సహకారముతో గత మూడు రోజుల క్రితం దుండుగులచే హత్యగా వింపబడిన పగడాల ప్రవీణ్ పాస్టర్ యొక్క మరణాన్ని నిరసిస్తూ శాంతియుత ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు , కూసుమంచి మండలం అధ్యక్షులు యోహాన్ మాట్లాడుతు ప్రవీణ్ పగడాల మృతికి నిరాశన తెలియజేస్తూ వారు మంచి సేవకులు అని వారి బోధనలో అనేక మందిని వారి యొక్క ప్రసంగాలు ద్వారా అనేకమంది ప్రోత్సహించబడ్డారని ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు చెప్పి సత్యమార్గంలో నడిపించిన ఒక మంచి దేవుని సేవకుని కోల్పోయామని ఈ అకస్మాకా మరణం చాలా వేదన బాధాకరమని ఆయన మృతి కి సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉందని రెండు రాష్ట్రాల ప్రభుత్వం వారు మంచి న్యాయం చేయాలని రెండు రాష్ట్రాల్లో ఉన్నటువంటి పాస్టర్స్ ఈ రక్షణ కల్పించాలని ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని ప్రకటించే సేవకులకు వారి కుటుంబాలకు రక్షణ కల్పించి ఎటువంటి దాడులు జరగకుండా చూడాలని రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులకు క్రైస్తవులకు న్యాయం చేయాలని పాస్టర్లు కోరారు. ఈ విధముగా దుండగులు సంఘ క్షేమము మరియు మార్పు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న తప్పుడు మార్గంలో ప్రయాణం చేస్తున్న యువతను సరియైన మార్గములో నడిపించుట కొరకై యువతకు మంచి సలహాలు సూచనలు ఇస్తూ అనేకుల ప్రయోజనాల కొరకై జీవించుచున్న ఒక సంఘ కాపరి పగడాల ప్రవీణ్ ని అమానుషముగా నిష్కారణముగా ఆధారాలు ఉన్నవి వాటిని బట్టి హత్య చేయడం యావత్ భారతదేశానికే అవమానంగా భావిస్తూ ఇటువంటివి మరల దేశంలో గాని తెలుగు రాష్ట్రాలలో గాని పున రావృతం కాకుండా ఉండాలని వీరి మరణానికి కారణమైన దుండ గులను కఠినముగా శిక్షించాలి అని ఇటువంటివి మరలా ఎవరైనా క్రైస్తవులు మీద దాడులు గాని హేయమైన టువంటి కార్యములు చేయు డము గానీ జరిగితే దానికి తగిన పరిణామాలు తప్పవు అని వారు మాట్లాడుతూ ఖండితముగ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలయపాలెం నుండి నేలకొండపల్లి నుండి ఖమ్మం రూరల్ నుండి దైవజనులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్త పరిచి యున్నారు. కూసుమంచి మండల ఫాస్టర్ ఫెలోషిప్ కార్యదర్శి జాన్ వెస్లీ, టి సి ఐ వి రాష్ట్ర అధ్యకులు లూకారాజు, క్రీస్తు దాసు కరుణ కుమారు, సమిల్ పిన్ని, ఆశీర్వాదం, యావనైజర్, తదితర సేవకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో... ప్రతిరోజూ పండగే...

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి -రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29( అక్షరంన్యూస్)**
ఖమ్మం : తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగ రోజే అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గడిచిన 15 నెలల కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేసిన పాలనపై తెలంగాణ ప్రజలందరూ సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు, రూ. 500కే గ్యాస్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు బంధుతో పాటు సన్నాలకు బోనస్ కల్పించిన ఘనత తమదేనన్నారు. ఇళ్లు లేని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా మంజూరు చేస్తూ వస్తున్నామని దీనిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తాజాగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువవికాస్ పేరుతో రూ. 50వేల నుంచి రూ. 4లక్షల రుణం ఇచ్చే పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లోని సుమారు 5లక్షల మందికి పైగా యువతకు ఉ పాధి దొరుకుతుందని వెల్లడించారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ విశ్వావసు నామ' సంవత్సరంలోనూ ఇదే రకమైన పాలనను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దరిచేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# యూనిమని వారి తరుపున విద్యార్థులకు బ్యాగులు పంపిణి






**మద్నూర్ /మార్చ్ 29 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
బోధన్ మండలం సాలూర ప్రాథమిక పాఠశాలలో యూనిమని ఫైనాన్సియల్ వారు విద్యార్థులకు బ్యాగులు, నోట్స్ బుక్స్, పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. శనివారం రోజున సాలురా ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రత్నం, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అవసరమగు పుస్తక బ్యాగులు యూనిమని ఫైనాన్సియల్ మేనేజర్ ముజాఫర్ అలీ విద్యార్థులకు బ్యాగులు పంపిణి చేశారు. సమావేశంలో యూనిమని మేనేజర్ ముజాఫర్ అలీ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ద్యార్థులు పాఠశాలలో క్రమ శిక్షణ తో విద్యాబ్యాసం నెరవేరాలని కోరారు. క్లాసులలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ఇష్టం, క్రమ శిక్షణతో వినాలని కోరారు. ఇంటికి వెళ్లినంక ఉపాధ్యాయులు చెప్పిన హెూమ్ వర్కు సకాలంలో చేయాలని కోరారు. బేసిక్ విద్య తో పాటు పోటీతత్వ లక్షణాలు ప్రతి విద్యార్థి ఏర్పార్చుకోవాలని కోరారు. పరీక్షలలో తోటి విద్యార్థులతో పోటీతత్వం ఏర్పార్చుకోవాలని కోరారు. ప్రవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో గురువులే మనకు దైవం, మార్గం అనీ తెలిపారు. వేసవి కాలం మొదలు కావడం తో ఎండ వేడి ఎక్కువగా ఉండటం తో విద్యార్థులు బయటకు తీరగకుండా ఇంటి వద్ద ప్రశాంతంగా ఉండాలని కోరారు. ప్రతి విద్యార్థి తమ యొక్క తల్లిదండ్రుల యొక్క మాటలను వారి యొక్క ఆదేశాలను పాటించి వారి యొక్క ఆశీర్వాదలు తీసుకోవాలని కోరారు. చిన్న పిల్లలు ఫోన్లను వాడారదని తెలిపారు. ఫోన్లు అధికం వాడటం వలన దృష్టి లోపం మానసిక రోగాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టర్ రత్నం, యూనిమని మేనేజర్ ముజాఫర్ అలీ, మొహమ్మద్ ముజిబ్, కె. సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతలకతీతంగా స్నేహభావంతో మెలగాలి..

### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)**
హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులందరూ కులమతలకతీతంగా స్నేహభావంతో మెలగాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రార్ధనల కార్యక్రమానికి ముస్లిం కమిటీ కొత్వాల ను ఆహ్వానించారు. శనివారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో మజీద్-ఎ-మొహ్మదీయ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రతి ఒక్కరూ ఐక్యతతో జీవనం సాగించాలన్నారు. మానవత్వంతో మెలుగుతూ తోటి వారికి సహాయ పడినప్పుడే భగవంతుని సాక్ష్యాత్కారం లభిస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మజీద్ కమిటీ సభ్యులు షేక్ జానిమియా, షేక్ ఖాజామియా, ఎండి ఇమామ్, షేక్ రహీమ్, షేక్ గుంషావలి, షేక్ యాకుబ్, షేక్ బాబుమియా, షేక్ ఖాజా, షేక్ కరీం, ఎండి ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న కోడలుపై అత్త కలెక్టర్ ఫిర్యాదు



**ఓదెల /పెద్దపల్లి మార్చి 29(అక్షరం న్యూస్)**
అక్రమంగా అత్తకు తెలవకుండా భూమి మొత్తం విరాసత్ రిజిస్ట్రేషన్ చేసుకుని అతను రోడ్డు పాలు చేసిన సంఘటన చోటు చేసుకుంది స్థానిక వివరాల్లోకి వెళ్తేఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామానికి చెందిన చిక్కుడు సులోచన శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు తన భర్త చిక్కుడు కొమురయ్య మరణించాడని అదేవిధంగా తన కుమారుడు కుమారస్వామి కూడా. కొద్ది నెలల క్రితమే మరణించినాడు ఇదే అదునుగా చూసి తన కోడలు చిక్కుడు రమ్య తన భర్త కొమురయ్య పేరు మీద ఉన్న పట్ట భూమి 7 ఎకరాల పైచిలుకు భూమి. మరియు తన కూతురుకు పసుపు కుంకుమల కింద ఇచ్చిన రెండు ఎకరాల 10 గుంటలు కూడా అక్రమ విరాసత్ ప్రక్రియ ద్వారా నాకు తెలియకుండా తన కోడలు రమ్యకు విరాసత్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అక్రమంగా చేసిన విరాసత్ ను రద్దు చేసి తన కూతురు కు పసుపు కుంకుమ ల కింద ఇచ్చిన భూమిని ఇప్పించి నా కూతురు కాపురం నిలబెట్టాలని అదేవిధంగా నాకు న్యాయం చేయాలని చిక్కుడు సులోచనకలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు అలాగే మాకు తెలియకుండా మా కోడలు రమ్యకు అక్రమంగా చేసిన విరాసత్ ను రద్దు పరచుకుంటూ విరాసత్ చేసిన అప్పటి అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

# ఆత్మీయ సమ్మేళనం ముసుగులో ఘరానా మోసం


**డబ్బులు వేసిన వారి లిస్టు గ్రూప్లో పెట్టమంటే ముఖం చాటేసిన ట్రెజరర్స్**

**పొంతన లేని తప్పుడు లెక్కలతో కుచ్చుల టోపీ.. లెక్క చూపని వైనం సుమారు లక్షన్నర రూపాయల మిగులు బడ్జెట్ ను 18 వేలకు చూపించే ప్రయత్నం!**

**వనపర్తి మార్చి 29 అక్షరం ప్రతినిధి**

వనపర్తి ఏబి హాస్టల్ పూర్వ విద్యార్థి చిమనగుంటపల్లి వెంకటయ్య మరణం తీరనిలోటని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మన మిత్రులు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయం. ఈమధ్య ఏ బి హాస్టల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే.ఈనేపథ్యంలో ట్రెజరర్స్ గోవిందు, తిరుపతయ్య, డేవిడ్ రాజు ఈముగ్గురు పూర్వ విద్యార్థులతో అదనంగా సుమారు 3 నుండి 4 లక్షల వరకు డబ్బులు వసూలు చేయడం జరిగింది. కార్యక్రమానంతరం నిజాయితీగా లెక్క చూపి అందరికీ జవాబుదారీగా ఉండాలని కొంతమంది పూర్వ విద్యార్థులు కోరితే ఒక్కక్రాంతి కుమార్ ( ట్రెజరర్ ) మాత్రమే డబ్బులు ఇచ్చిన వారి లిస్టు గ్రూపులో పెట్టాడు.

మరి ఈముగ్గురు వారి లిస్టును ఇప్పుడు గ్రూప్లో ఎందుకు పెట్టడం లేదో ఎందుకు మౌనవ్రతం వహిస్తున్నారో వారే చెప్పాలనీ పూర్వ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. కానీ వీరి నుండి సమాధానము లేదు. అదేవిధంగా పూర్వ విద్యార్థులకు ఒక గ్రూపు ఉంటే సరిపోదా ? రెండవ గ్రూపు ఎందుకు? అయోమయాన్ని సృష్టించే ప్రయత్నమా! గత ఆత్మీయ సమ్మేళనం ముసుగులో విచ్చలవిడి ఖర్చులలు, జల్సాలు. సుమారు లక్షన్నర మిగలాల్సిన బడ్జెట్ను 18 వేలు మాత్రమే మిగిలాయనడం హాస్యాస్పదం. నమ్మిన వారిని మోసగించడమేనా మీ నైజం చర్చలకు రండి వాస్తవాలను నిరూపిస్తాం ! మేడి పండు చూడు మేలిమై యుండును పొట్ట విప్పి చూడు పురుగులుండును అనే చందంగా ఉంది వీరి వ్యవహారం. కాబట్టి విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోండి.




# ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**జనగామ జిల్లా /రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 30:**



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని వారి ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు

# ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 30 :**

సమాజమే దేవాలయం,ప్రజలే నా దేవుళ్ళు అనే నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించారని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య(చంద్రబాబు)అన్నారు.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణంలో అయన టిడిపి పార్టీ జెండాను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం అయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 29 మార్చి 1982లో స్థాపించి అతి తక్కువ సమయంలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఎన్టీ రామారావు ప్రతి క్షణం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశాడని అయన అన్నారు.పేద ప్రజల గుండెల్లో టిడిపి పార్టీ ఎప్పుడు నిలిచిపోతుందన్నారు. టిడిపి పార్టీని ప్రజలు ఎవరు కూడా మరువ లేదన్నారు. తదనంతరం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల మల్లేష్ , రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహ్మద్ జహంగీర్ ,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఉమ్మగొని నరసయ్య, టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు,సీనియర్ నాయకులు కొమురం జి, తానాజీ,ఈర్య నాయక్,నకీర్త సత్తయ్య,నాకీర్త వెంకటేష్, పోన్నాల శ్రీనివాస్,పొన్నాల బక్కయ్య,పొన్నాల వెంకటరమణ, ఇమ్మడిశెట్టి నాగేష్,కాదునూరి మధు సూదన్,సముద్రాల యాదగిరి,గండికోట యాదగిరి, శ్రీశైలం,రవి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# వేదవ్యాసలో ముందస్తు ఉగాది వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 29 అక్షరం న్యూస్:**




మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో ముందస్తు ఉగాది పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు విద్యార్థులందరూ సాంప్రదాయ బద్ధమైన వస్త్రాలు ధరించి పాఠశాలకు హాజరయ్యారు అధ్యాపక బృందం పిల్లలకు ఉగాది గొప్పతనం ఉగాది పచ్చడి తయారీ విధానం తయారు చేసి చూపించారు పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ కొత్త సంవత్సరంలో కడిగిడుతూ ఉగాది సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని సూచిస్తూ, అరిష ద్వర్గాలను జయించాలి అంటే షడ్రుచులకు ప్రతీకలు అయిన టువంటి ఆనందం జీవితంలో ఉత్సాహం, చెడు, బాధలు కలిగించే అనుభవాలు, నేర్చుకోవించాల్సిన పరిస్థి తులు, కొత్త సవాళ్లు, సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు వీటన్నిటి నుంచి బయటికి వస్తేనే విజయం సాధిస్తామని ఉగాది పచ్చడి లాగా కమ్మగా ఉంటుందని అలాగే జీవితంలో ఎదగాలని ఆలోచన వస్తుందని, విశ్వవసునామ సంవత్సరం మనందరినీ విశ్వంలో వాసికెక్కించేలాగా అంటే గొప్ప పేరు సంపాదిం చుకునే లాగా ఉంటుందని ఆకాంక్షిస్తూ అందరూఆనందంగా ఆరోగ్య ంగా ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అందరూ ఐకమ త్యంగా ఉండాలని సూచించారు. అనంతరం చిన్నారు లకు ఉగాది పచ్చడి మరియు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపల్ కోట సదయ్య ,జూపాక దేవామని, ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు ఎం శ్రీకాంత్ ,పి శ్వేత ,జి లావణ్య , డి స్వాతి, ఎం శ్రీలేఖ,టీ జోష్నా దేవి, కె అర్చన, బి శ్రావణి, టీ కావ్య ,పి కావ్య, అశోక్, క్రాంతి కుమార్, బద్రి రమేష్ స్వరూప ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ లో ముందస్తు విశ్వావసునామ ఉగాది వేడుకలు




**పెద్దపల్లి టౌన్ మార్చి 29 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు లక్ష్మీ గణపతి సరస్వతి కి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారి నూతన సంవత్సరానికి మొదటి రోజు, చైత్ర శుక్ల పక్ష పాడ్యమి నాడు జరుపుకుంటారు. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ అన్నారు ఉగాది పండుగ యొక్క పౌరాణిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరిస్తూ, నూతన సంవత్సర ఆరంభంలో ఆచరించాల్సిన ఆచారవ్యవహారాలు, పంచాంగ శ్రవణం యొక్క ప్రాముఖ్యత, పంచాంగంలోని గ్రహ గమనాలు మన జీవితంపై చూపే ప్రభావం వంటి అంశాల గూర్చి చక్కగా వివరించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక అని అన్నారు. ?

ఈ సందర్భంగా అందరికీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, అందరూ ఈ నూతన సంవత్సరంలో తమ తమ లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ వేడుకల్లో ప్రముఖ వేద పండితులు శ్రీ ప్రవీణ్ సిద్ధాంతి ముఖ్య అతిథిగా పాల్గొని, ఉగాది పండుగ విశిష్ఠతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన పలు నృత్యాలు అలరించాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేద పండితుల ప్రసంగం ద్వారా సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్ని పొందడం జరిగింది.

# గ్లోబల్ ఐకాన్ అవార్డ్ అందుకున్న మహేష్



**జఫర్ గడ్, మార్చి29,అక్షరం న్యూస్:**

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ హైదరాబాద్ బి ఎమ్ బిర్లా సైన్స్ మ్యూజియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రంగాలలో విద్య, వైద్య కళా సామాజిక సేవా రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేశారు.గ్లోబల్ ఐకాన్ అవార్డు 2025 ప్రధానోత్సవం చేయడం జరిగింది.బైరపాక మహేష్ సమాజంలో జర్నలిస్టుగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ కి ఎంపిక అయ్యారు.శనివారం హైదరాబాద్ లో బిఎమ్ బిర్లా సైన్స్ మ్యూజియంలో సినీ యాక్టర్స్ మరియు సినీ బృందం ఫిలిం యాక్టర్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఛైర్మన్ శిరీష రెడ్డి చేతుల మీదుగా గ్లోబల్ ఐకాన్ అవార్డ్ అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు ..మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)**

ఖమ్మంః ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్ద టాక్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిది అందజేత



**మద్నూర్ /మార్చ్ 29 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

డోంగ్లీ మండలం పెద్ద టాక్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కు అందించడం జరిగిందని విలాస్ గైక్వాడ్ తెలిపారు. శనివారం రోజున గ్రామానికి చెందిన అహ్మది బేగం కు 41,000 ( నలభై ఒకటి వేల ) రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిలు గొండ, విలాస్ గైక్వాడ్, అబ్దుల్ సహాబ్, మొహమ్మద్ సహాబ్ చేతుల ద్వారా మొహమ్మది బేగం కు అందించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిది తీసుకున్న మొహమ్మది బేగం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాంతారావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో షాదుల్ సహాబ్, యునుస్ పటేల్, జిలాని సహాబ్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ముందస్తు ఉగాది వేడుకలు




**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-29(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ముందస్తు ఉగాది వేడుకలు అలరించాయి. పాఠశాల ఆవరణను మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా దుస్తులు ధరించి హాజరయ్యారు.... ఈ కార్యక్రమంలో విద్యార్థులు తామే స్వయంగా ఆరు రకాల రుచులతో ఉగాది పచ్చడ తయారుచేసి మిగతా విద్యార్థులకు పంపిణీ చేశారు... ఈ పండుగ యొక్క విశిష్టతను ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ విద్యార్థులకు వివరించారు.... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమతి, వీరస్వామి, లక్ష్మణ్ ,జ్యోతి రాణి వ్యామమ ఉపాధ్యాయులు రాజశేఖర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో 96.06% ఇంటి పన్నుల బకాయిలు వసూలు

# రూ.6.92 కోట్లు జమ

**పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో 8వ స్థానం**
**జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య వెల్లడి**
**అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పని చేయడం వల్లనే ఇది సాధ్యం**
**అధికారులు సిబ్బందికి అభినందనలు**

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 29 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో రూ 6.92 కోట్ల రూపాయల ఇంటి పన్నుల బకాయిలు వసూలు చేసినట్టు పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 7.21 కోట్ల రూపాయలు పన్ను బకాయిలు ఉండగా ఇప్పటివరకు 96.06% పనులు వసూలు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

జిల్లా కలెక్టరేట్లోని తన కార్యాలయంలో పనుల బకాయి వసూళ్ల గురించి అక్షరం ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెద్దపెల్లి జిల్లా పన్నుల వసూళ్లలో ఎనిమిదో స్థానం చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. పెద్దపల్లి, మంథని డివిల్పిఓ లు వేణుగోపాల్, సతీష్ తోపాటు మండల స్థాయిలో ఎంపీవోలు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది కృషితోనే ఇది సాధ్యమైందని ఈ సందర్భంగా వారిని అభినందించారు. తాను గత 2024 సంవత్సరం సెప్టెంబర్ మాసంలో బాధ్యతలు తీసుకున్న సమయంలో జిల్లాలో కేవలం 35 లక్షల రూపాయలు మాత్రమే ఇంటి పన్నులు వసూలు అయ్యాయని తెలిపారు. డిపిఓగా తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత కేవలం ఆరు నెలల వ్యవధిలోని 6.92 రెండు కోట్ల రూపాయలు పన్నుల బకాయలు వసూలు చేసినట్టు ఆయన వివరించారు. 20 సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామస్థాయిలో పాలనపరంగా కొంత ఇబ్బంది ఉన్న పంచాయతీ కార్యదర్శిలు సమర్థవంతంగా పనిచేయడం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లాలో ప్రస్తుతం 100% బకాయిలు వసూలు అయినట్టే అని, ప్రభుత్వ



సంస్థలు, శిధిలవస్థలో ఉన్న నిర్మాణాలకు సంబంధించి మాత్రమే పెండింగ్లో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.

# షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**
**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం సకాలంలో అందించాలి**
**సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -29 అక్షరం న్యూస్**

జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,్రష్ట ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , డిసిపి , ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ కే లక్ష్మీనారాయణ, కుత్రం నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.



పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. లిరాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ,లి జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100% పని దినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.

ప్రభుత్వ శాఖలలో ఎస్సీ ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ఎస్సీలు హత్యకు గురి కాబడితే చట్టం ప్రకారం వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్, భూమి మంజూరు చేయాలని అన్నారు. గత 5సంవత్సరాలుగా ఎస్సీ హత్య కేసుల్లో అందించిన పరిహార వివరాలు అందించాలని, నెల రోజుల వ్యవధిలో పెండింగ్ పరిహారం, ఉద్యోగం పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు.అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ,సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, పెద్దపల్లి, గోదావరిఖని ఏ.సి.పిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 25 నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పండుగ సామాగ్రి పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక 30 వ డివిజన్ లోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ ను పురస్కరించుకొని శనివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు నెలకండి రాము ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణుల 25 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పండుగ సామాగ్రి రాము చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెలకంటి రాము మాట్లాడుతూ ఎమ్మెల్యే వారి కుటుంబం సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారని వారి యొక్క ఆదేశాలను సామాజిక బాధ్యత తో ఎవరికి సహాయం కావాలన్నా సైనికుడిలా ముందుండి సేవ చేస్తామని ఈ సందర్భంగా అన్నారుఈ కార్యక్రమంలో 30 వ డివిజన్ అధ్యక్షుడు పంజాల ఆంజనేయులు బోడకుంట రజిత బొంత వెంకటేష్ దాసరి దుర్గరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా

**శేరిలింగంపల్లి మార్చి 29 అక్షరం ప్రతినిధి**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయ కులకు, కార్యకర్తలకు, శ్రేయభిలాషులకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు “శ్రీ విశ్వావసు నామ” నూతన సంవత్సర (తెలుగు) ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ నూతన తెలుగు సంవత్సరంలో మీ యొక్క జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు.



# రిలే దీక్షలు నాలుగో రోజు..

**న్యాయవాదుల దీక్షకు పలువురు మద్దతు**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాదులో ప్రముఖ న్యాయవాది ఇజ్రాయిల్ ను ఈనెల 24న దస్తగిరి అనే వ్యక్తి దారుణంగా రోడ్డుపై చంపడం జరిగింది. ఈ దౌర్జన్యానికి వ్యతిరేకంగా గోదావరిఖని ప్రముఖ న్యాయవాదులు తేదీ 26 నుండి నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నారు. ఈరోజు ప్రముఖ న్యాయవాదులు గొర్రె రమేష్,సిహెచ్ శైలజ, తిరుపతిరావు,ఎన్. కిషన్ రావు, ఎస్. మురళి,దాట్ల కిరణ్,కుషాన, రజిత మొదలైన ప్రముఖ న్యాయవాదులు పాల్గొన్న కార్యక్రమానికి హెచ్ఎంఎస్ రాష్ట్ర సింగరేణి విభాగం అధ్యక్షులు జక్కుల నారాయణ పాల్గొని న్యాయవాదులకు మద్దతు తెలిపారు. న్యాయవాదులకు ఎటువంటి సమస్యలు వచ్చినా సహాయం చేయడానికి హెచ్ఎంఎస్ ముందుంటుందని తెలియజేయడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ నాయకులు గోనెసంతోష్, నానగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను బకాయిలు చెల్లింపు కోసం సెలవు దినాల్లో మున్సిపల్ నగరపాలక సంస్థ పనిచేస్తుంది

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆస్తిపన్ను బకాయలపై ప్రభుత్వం ప్రకటించిన 90 శాతం పెనాల్టీ మినహాయింపు అవకాశ%శీ% ఎక్కువ మంది ఉపయోగించుకోవడానికి వీలుగా సెలవు దినాలైన ఆది, సోమవారాల్లో నగర పాలక సంస్థ కార్యాలయంలో రుసుములు స్వీకరించే కౌంటర్లు యధాతథంగా పని చేస్తాయని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పన్ను వసూలు సిబ్బంది కూడా యధావిధిగా ఈ రెండు రోజులు సేవలందిస్తారని తెలిపారు. తొంబది శాతం పెనాల్టీ మాఫీ గడువు మార్చి 31 తో ముగిసిపోనున్నందున బకాయదారులు త్వరపడి మిగిలిన రెండు రోజుల్లోపుగా ఆన్ లైన్ లో లేదా ఇంటి ముందుకు వచ్చే వార్డు అధికారి వద్ద లేదా నగర పాలక సంస్థ కార్యాలయంలో చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం..

**మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ -తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ**

**పెద్దపల్లి టౌన్ మార్చి 29 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి తెలంగాణ గణిత ఫోరం టీఎంఫ్ 2025 డైరీ ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎండీ షేక్ ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎం.రాంరెడ్డి డి.సి.ఇ.బి. సెక్రెటరీ హనుమంతు మరియు జిల్లా గణిత ఫోరం అధ్యక్షులు పిట్టల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కే.అనిల్ కుమార్ కోశాధికారి అబ్దుల్ రవూఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాంసాని రవికుమార్ మండల అధ్యక్షులు పెర్కారి శ్రీధర్ రావు వి.మల్లేశ్వర్ రావు గణిత ఉపాధ్యాయుడు మల్కా రామ్‌కిషన్ రావు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు డైరీలో గణిత శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలు గణిత గుర్తులు యూనిట్ కన్వర్షన్స్ ప్రాథమిక సూత్రాలు ఫ్లో చార్ట్స్ లేబరేటరీ మాన్యువల్ అంశములను పొందుపరచడం వల్ల గణిత శాస్త్ర ఉపాధ్యాయునికి ఎంతో ఉపయోగపడుతుందని డిఇఓ. మాధవి అన్నారు డైరీ ని తయారు చేసిన గణిత ఫోరం సభ్యులను వారు ప్రశంసించారు

## బార్ అసోసియేషన్ చేస్తున్న ఆందోళనకు సంఘీభావం ప్రకటించిన ఐఎఫ్టియు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాద్ అడ్వకేట్ ఇజ్రాయిల్ హత్యను ఖండిస్తూ గోదావరిఖని కోర్టు లలో పనిచేస్తున్న న్యాయవాదులు బార్ అసోసియేషన్ నాయకత్వం లో గత మూడు రోజుల నుండి కోర్టుల విధులు బహిష్కరించి దీక్ష చేస్తున్నారు.ఈ దీక్షకు శనివారం ఐఎఫ్టియు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మద్దతు ప్రకటించాయి. ఈ శిబిరాన్ని సందర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు.హైదరాబాదులో అడ్వకేట్ ఇజ్రాయిల్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని ప్రభుత్వం హత్యకు కారకులైన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శిబిరాన్ని సందర్శించిన వారిలో ఐ ఎఫ్ టీ యు, సీ పీ ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు డి, రాజేశం, జి మల్లేశం, పెరుక మొండయ్య, ఎస్ ప్రసాద్, ఎం సి బాబు. తదితరులు పాల్గొన్నారు.

## చతిస్గఢ్ లో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

**ఏప్రిల్ 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజాధర్నా ను జయప్రదం చేయండి -ప్రజా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

చత్తీస్గడ్ లో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాదు లో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ నిర్వహించే ప్రజా ధర్నాను విజయవంతం కై ముద్రించిన వాల్పోస్టర్లను శనివారం గోదావరిఖని పైలాన్ చౌరస్తా లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు. ఐ. కృష్ణ, సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని అన్నారు.చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని బూటకపు ఎన్కౌంటర్ల పేరిట హత్యలు గావిస్తున్నారని విమర్శించారు.ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు,మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు.ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నా లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు నాయకులు ఐ రాజేశం, జి మల్లేశం, ఎన్ సి బాబు, ఎస్ ప్రసాదు, పీ మొండయ్య, ప్రేమ్ కుమార్, సంతోష్, వెంకటేష్, అఫ్జల్, చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ



**పెద్దపల్లి టౌన్ మార్చి 29 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి తెలంగాణ గణిత ఫోరం టీఎంఫ్ 2025 డైరీ ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎండీ షేక్ ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎం.రాంరెడ్డి డి.సి.ఇ.బి. సెక్రెటరీ హనుమంతు మరియు జిల్లా గణిత ఫోరం అధ్యక్షులు పిట్టల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కే.అనిల్ కుమార్ కోశాధికారి అబ్దుల్ రవూఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాంసాని రవికుమార్ మండల అధ్యక్షులు పెర్కారి శ్రీధర్ రావు వి.మల్లేశ్వర్ రావు గణిత ఉపాధ్యాయుడు మల్కా రామ్‌కిషన్ రావు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు డైరీలో గణిత శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలు గణిత గుర్తులు యూనిట్ కన్వర్షన్స్ ప్రాథమిక సూత్రాలు ఫ్లో చార్ట్స్ లేబరేటరీ మాన్యువల్ అంశములను పొందుపరచడం వల్ల గణిత శాస్త్ర ఉపాధ్యాయునికి ఎంతో ఉపయోగపడుతుందని డిఇఓ. మాధవి అన్నారు డైరీ ని తయారు చేసిన గణిత ఫోరం సభ్యులను వారు ప్రశంసించారు.




గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. ఈ క్రమంలో శుక్రవారం బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. పసిడి.వెండికి ) మార్కెట్లో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. అయితే పసిడి, వెండి ధరలు గత కొంత కాలం నుంచి పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత రెండు మూడు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగింది. గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది.

అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత పసిడి ధర పెరిగింది. ఆయన తీసుకుంటున్న వరస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా గోల్డ్‌ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో పెట్టుబడుదారులంతా ఒక్కసారిగా పసిడి వైపు మ్నొగ్గు చూపడంతో గోల్డ్ ధర రోజు రోజుకు పెరుగుతోంది.తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాముల ధర రూ. 83,360గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాముల ధర రూ. 89,850గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా– రూ.83,360, రూ.89,850
చెన్నై– రూ.83,360, రూ.89,850
బెంగళూరు– రూ.83,360, రూ.89,850
పుణె– రూ.రూ.83,370, రూ.89,900
అహ్మదాబాద్– రూ.83,410, రూ.89,900
భోపాల్– రూ.83,410, రూ.89,900
కోయంబత్తూర్– రూ.83,360, రూ.89,850
పట్నా– రూ.83,410, రూ.89,900
సూరత్– రూ.83,410, రూ.89,900
పుదుచ్చేరి– రూ.83,360, రూ.89,850

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో కేజీ వెండి దర రూ. 1,10,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,01,900కు చేరింది. ఆర్థిక రాజధాని ముంబైలో కేజీ రేటు రూ.1,01,900గా ఉంది. ఇక విజయవాడలో కేజీ ధర రూ.1,10,900గా ఉంది, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 1,10,900 వద్ద కొనసాగుతోంది.

## ఉద్యోగులకు గుడ్ న్యూస్.. డీఏ పెంపు గురించి అధికారిక ప్రకటన



ఉగాది పండుగకు ముందే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త వచ్చింది. 2025 మార్చి 28న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో, కరువు భత్యంలో 2 శాతం పెంపుదలకి ఆమోదం లభించింది.ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. 2025 మార్చి 28న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ఉద్యోగుల కరువు భత్యం(%ణూ%)లో 2 శాతం పెంపుదలకు ఆమోదం లభించింది. ఈ సవరణతో, కేంద్ర ఉద్యోగుల డీఏ 53% నుంచి 55%కి పెరిగింది. ఇది 8వ వేతన సంఘం అంచనా కంటే ముందు ఉద్యోగుల జీతం పెరుగుతుంది. దీనికి ముందు చివరిసారిగా జూలై 2024లో జీతాల పెంపు జరిగింది. అప్పుడు డీఏను 50% నుంచి 53%కి పెంచారు. కొత్త డీఏ ప్రకారం జీతం ఎంత పెరుగుతుంది.. క్రమంలో ఉద్యోగులకు డియర్నెస్ అలవెన్స్ పెంపుపై వారి వేతనంలో మార్పులు రానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వివిధ వేతనాల్లో ఎలా మార్పులు వచ్చాయో ఇక్కడ తెలుసుకుందాం. రూ.50,000 జీతం ఉన్న వారికి 53% డీఏతో రూ.26,500 కరవు భత్యం లభిస్తుంది. 55% డీఏతో రూ. 27,500కి చేరుతుంది. అంటే రూ. 1,000 పెరుగుతుంది. రూ. 70,000 వేతనం ఉన్న వారికి 53% డీఏతో రూ. 37,100 కరవు భత్యం లభించగా, 55% డీఏతో రూ. 38,500 రానుంది. ఈ మార్పుతో రూ. 1,400 పెరుగుతుంది.78 నెలల తర్వాత ఈ మార్పు.. గత 6.6 సంవత్సరాల నుంచి డియర్నెస్ అలవెన్స్ ప్రతి సంవత్సరం 3% లేదా 4% పెరుగుతుండేది. కానీ ఈసారి 2% మాత్రమే పెరిగింది. ఇది చాలా అరుదని చెబుతున్నారు. 2018 ప్రారంభంలో 2% పెరిగిన తరువాత, 3% లేదా 4% పెరుగుదల సాధారణంగా కొనసాగింది. ఇది ఉద్యోగుల జీతాలలో కొంత మాత్రమే పెరుగుదలను చూపిస్తుంది. బకాయిలు 2 నెలల పాటు.. మార్చి నెలలో ప్రభుత్వం కరువు భత్యం పెంపును ప్రకటించింది. అలాంటప్పుడు, రెండు నెలల బకాయిలను కలిపి మార్చి నెల జీతంతో పాటు ఇస్తారు. జనవరి, ఫిబ్రవరి నెలలతో పాటు, మార్చి నెలకు సంబంధించిన కరువు భత్యాన్ని కూడా జీతంలో చేర్చి ఉద్యోగుల ఖాతాకు పంపిస్తారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మూల జీతం రూ. 19,000 ఉంటే, వారికి రూ. 10,070 డియర్‌నెస్ అలవెన్స్ లభిస్తుంది. ఇప్పుడు 2 శాతం పెరుగుదల తర్వాత, ఈ భత్యం రూ.10,450గా మారింది. డీఏ పెంపుదల వల్ల ఎవరికి ప్రయోజనం.. డీఏ అనేది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు పెరిగిన జీవన వ్యయం కారణంగా ఎదురయ్యే ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి అందించే ముఖ్యమైన భత్యం. ద్రవ్యోల్బణం పెరిగే కొద్దీ జీతాలు వారి విలువను కోల్పోకుండా ఉంచడానికి డీఏ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఈ పెంపు ప్రాథమిక జీతాలకు సంబంధించి 10 సంవత్సరాలకోసారి పే కమిషన్ నిర్ణయిస్తుంది. డీఏ కాలానుగుణంగా సర్దుబాటు చేస్తారు. దాంతో ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి ఎప్పటికప్పుడు మెరుగుపడుతుంది. డీఏ పెంపుదల ద్వారా ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ పెన్షనర్లు ప్రయోజనం పొందుతారు.




## ఒడిదుడుకుల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు




అంతర్జాతీయంగా అన్ని మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతుండటంతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ (శుక్రవారం) ఒడిదుడుకుల మధ్య కొనసాగుతున్నాయి. మార్కెట్ ప్రారంభమైనప్పుడు ఫ్లాట్‌గా మొదలైనప్పటికీ కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 175 పాయింట్లు నష్టంతో 77,431 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ36 పాయింట్ల నష్టంతో 23,555 వద్ద కదలాడుతున్నాయి. అయితే, అనంతరం ఒక్కసారిగా నిఫ్టీ, సెన్సెక్స్, బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ లు ఒక్కసారిగా పెరుగుతున్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. అయితే, ఒక్క యూఎస్ 30 ఇండెక్స్ మాత్రం పాజిటివ్ గా నడుస్తోంది. ఎస్అండ్‌పీ సూచీ 0.28 శాతం, డౌజోన్స్ 0.37 శాతం నష్టాల్లో ముగిశాయి. ఆసియా–పసిఫిక్ మార్కెట్లు నేడు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 2.41 శాతం, హాంకాంగ్ హాంగెసెంగ్ 0.90 శాతం నష్టంతో సాగుతున్నాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపర్లు నిన్న (గురువారం) పెద్దఎత్తున కొనుగోళ్లు జరిపారు. నిన్న ఒక్కరోజే భారీగా రూ.11,111 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు కూడా నికరంగా రూ.2,518 కోట్ల షేర్లు కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.54 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 85.59 వద్ద ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## కొత్తిమీర చట్నీ



కావలసిన పదార్థాలు: కొత్తిమీర తరుగు– కప్పు, పచ్చి మిర్చి– మూడు, వేరుశనగ పప్పు– స్పూను, అల్లం– కాస్త, వెల్లుల్లి– కాస్త, పుదీనా ఆకులు– అరకప్పు, పోపు గింజలు– స్పూను, నిమ్మరసం– స్పూను, ఉప్పు, నీళ్లు, నూనె– తగినంత.

తయారుచేసే విధానం: ముందుగా వేరుశనగపప్పు, పచ్చి మిర్చీ, అల్లం, వెల్లుల్లిని మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమంలోనే కొత్తిమీర, పుదీనా, నిమ్మరసం, నీళ్లు కలిపి రుబ్బాలి. దీన్ని ఓ గిన్నెలోకి తీసుకుని పోపు వేస్తే కొత్తిమీర చట్నీ రెడీ.

## క్యాప్సికమ్ పెరుగు పచ్చడి



కావలసిన పదార్థాలు

పెరుగు: పావు లీటరు, క్యాప్సికమ్: ఒకటి, నూనె: రెండు స్పూన్లు, పచ్చిమిర్చి: 2, పోపు గింజలుబీ అల్లం: ఉప్పుబీ పసుపు: తగినంత

తయారు చేసే విధానం: క్యాప్సికమ్‌ను సన్నగా తరగాలి. కడాయిలో నూనె కాగిన తరువాత ముక్కలు వేసి వేయించాలి. పెరుగులో నూరిన అల్లం పచ్చిమిర్చి, ఉప్పు వేసి కలపాలి. తర్వాత క్యాప్సికమ్ ముక్కలు కూడా కలిపి తిరగమోత వేస్తే క్యాప్సికమ్ పెరుగు పచ్చడి రెడీ.

## మీకు రాజపాయసం గురించి తెలుసా..
## దాన్ని ఎలా తయారు చేస్తారంటే..

ఆచార్య తిరుమల రామచంద్ర 'ర్మదీక్ష'లో బుద్ధుడికి నైవేద్యంగా తినిపించేందుకు సుజాత తేనె కలిపిన పాయసాన్ని ఎలా వండిందో ఈ వాక్యాల్లో వివరించారు.ఆరుసార్లు మీగడ కట్టిన పాలను 'నిర్నీర పాచితపయః' అంటారు. అలా కాయటమే పాశ్చురైజేషన్ అంటే! పాలలో ఉండే చెడ్డ బ్యాక్టీరియాని నశింపచేసే ఉపాయం ఇది. బ్యాక్టీరియాలేని చిక్కని పాలతో కాచిన పాయసం అమీబియాసిస్ లాంటి జీర్ణకోశవ్యాధుల్లో కూడా తినదగినదిగా ఉంటుంది. క్షేమకుతూహలం అనే పాక శాస్త్ర గ్రంథంలో దీన్ని 'రాజ పాయసం' అని పిలిచారు.

ఆయుర్వేద గ్రంథాల్లో పాయస పరమాన్న స్యాత్ క్షీరకాపి తదుచ్యతేబ శుద్ధేర్ధపక్వే దుగ్ధె తు ఘృతాక్తాస్తండులా న్పచేత్..." పాయసం, పరమాన్నం క్షీరిక (ఖీర్) ఇలా పిలిచే పాయసాన్ని వండటానికి పాలు సగం అయ్యే దాకా మరిగించాలని స్పష్టంగా పేర్కొన్నారు. శ్రీనాథుడు శృంగార నైషధంలో "అమృత రసోపమంబైన కమ్మని యానవాల పాయసము" అన్నాడు దీన్ని. వ్యాధులు కలిగించకుండా రుచిగా ఉండేలా ఆనవాలు అంటే ఆరుసార్లు పొంగులొచ్చేదాకా కాచిన పాలతో వండిన పాయసం అని! మనం ఒక పొంగు రానిచ్చి పాలు కాగాయనుకుంటున్నాం. అలా పక్వాపక్వంగా కాచిన పాలవలనే చాలామందికి పాలు సరిపడకపోవటం లాంటి ఇబ్బందులు కలుగుతున్నాయి. శ్రీనాథుడే కాశీ ఖండంలో "బంధుజనుల్ భుజియించి రన్న పూర్ణా దరహాసచంద్ర కిరణంబుల బోలెడు పాయసాన్నముల్" కాశీ అన్నపూర్ణాదేవి చంద్ర కిరణాల్లాంటి చిరునవ్వుతో పాయ సాన్నాన్ని వడ్డిస్తే బంధుజనులు భుజించినట్టు రాశాడు. బియ్యం లేదా బియ్యపు రవ్వని పాలకు 8వ వంతు తీసుకుని నేతితో దోరగా వేగించి ఈ పాలలో వేసి తగినంత తీపి కలిపి పాయసం వండాలి! బెల్లం లేదా పంచదారతో వండుకోవచ్చు. లేదా చల్లారిన తరువాత తేనె కలుపుకుంటే ఇంకా రుచికరంగా ఉంటుంది. ఇదీ రాజపాయసం అంటే! నిరపాయకరమైంది. అందరికీ మేలు చేస్తుంది. దీనికి దుర్జరా అంటే ఆలస్యంగా అరిగే స్వభావం ఉంది. వ్యాధి నుంచి కోలుకున్న వారికి, బలహీనులకు ఇది తక్షణ శక్తినిచ్చి కాపాడుతుంది. రక్తస్రావాన్ని ఆపుతుంది. రక్తనాళాల్లో బ్లాకులున్నవాళ్లు తప్ప అందరూ దీన్ని తినవచ్చు. షుగరు వ్యాధి ఉన్నవారు తీపి విషయంలో తగిన జాగ్రత్త తీసుకుంటే సరి!ఇందులో ఏలకులు, పచ్చకర్పూరం, జీడిపప్పు, బాదంపప్పు లాంటివి కలుపుకుంటే పోషక విలువలు పెరుగుతాయి. 1930 గాంధీజీ సత్యాగ్రహం సందర్భంగా గుంటూరు జిల్లా కావూరులో నెలకొల్పిన విన యాశ్రమం ప్రజలకు అనేక శిక్షణాతరగతులతో పాటు ఆంధ్రపత్రిక ద్వారా కొన్ని ఆరోగ్య చిట్కా లను అందించేది. 1936 మే 27 ఆంధ్రపత్రికలో పాయసం వండేందుకు కొన్ని మెళకువలను వినయాశ్రమం ఇలా సూచించింది:



పాలలో బియ్యాన్ని పోసి ఉడికించాలే గాని, ఉడికిన అన్నాన్ని వేసి పాయసం కాయ కూడదు. బియ్యంతో పాటే బెల్లం/చక్కెర వేసి ఉడికించటం మంచిదికాదు. దానివలన క్షీరాన్నం చలవచేసే స్వభావాన్ని కోల్పోతుంది. బెల్లాన్ని కరిగించి పానకంలా చేసి వడకట్టాలి. పాలలో బియ్యం పూర్తిగా అన్నంలా ఉడికాక అప్పుడు ఈ పానకాన్నికలిపి మరికొద్దిసేపు ఉడకనిస్తే పాయసం చలవ చేస్తుంది.పంచదార కన్నా బెల్లం, బెల్లం కన్నా తాటిబెల్లం మేలుచేసేవిగా ఉంటాయి.

కావలసిన పదార్థాలు: పాల కూర కట్ట– ఒకటి, టమాటా – 2, వేయించిన పల్లీలు– రెండు స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు – పది, అల్లం – కొద్దిగా, నువ్వులు – అర స్పూను, ఇంగువ – కాస్త, నూనె – రెండు స్పూన్లు, జీలకర్ర – అర స్పూను, ఉల్లి ముక్కలు – కప్పు, శనగ పిండి – రెండు స్పూన్లు, కారం – స్పూను, జీలకర్ర పొడి – అర స్పూను, లవంగాలు – అయిదు, పోపు గింజలు – స్పూను, గరం మసాలా – అర స్పూను.తయారుచేసే విధానం: రెండు టమాటాలు, పల్లీలు, వెల్లుల్లి, అల్లం, నువ్వుల్ని మిక్సీలో వేసుకుని ప్యూరీ చేసుకోవాలి. ఓ పాన్‌లో నూనె, ఇంగువ, పాలకూర చేర్చి మగ్గాక దించేసి పక్కన పెట్టాలి. వేరే బాణలిలో రెండు స్పూన్ల నూనెలో జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, వేయించాలి. ఇందులో ఉల్లినీ వేసి బంగారు రంగులోకి మారాక శనగ పిండిని కలపాలి. పసుపు, కారం, జీలకర్ర పొడి, ధనియాల పొడి, ఉప్పు కలిపి తక్కువ మంటమీద ఉడికించాలి. అంతా ఘుమఘుమ లాడుతుంటే టమాటా ప్యూర్యీని కలపాలి. అవసరమైతే కాస్త నీటిని కలపాలి. మగ్గిన పాలకూరనూ వేసి మూత పెట్టి, అయిదు నిమిషాల తరవాత పోపు పెడితే సరి.

దబేలి.. కావలసిన పదార్థాలు: పావ్ – 5, గ్రీన్ చట్నీ – అయిదు స్పూన్లు, చింతపండు చట్నీ – అయిదు స్పూన్లు, ఉల్లి ముక్కలు – అయిదు స్పూన్లు, ఉడికించిన ఆలు– అర కప్పు, కొత్తిమీర తరుగు – రెండు స్పూన్లు, దానిమ్మ గింజలు – రెండు స్పూన్లు, ఎండు కొబ్బరి – స్పూను, సేవ్ – 2 స్పూన్లు, ధనియాలు – స్పూను, జీలకర్ర, సోంఫు, మిరియాలు, ఆవాలు – స్పూను, లవంగాలు – ఆరు, బే ఆకు – ఒకటి, ఆమ్‌చూర్, చక్కెర, పసుపు – రెండు స్పూన్లు, ఎండు మిర్చి – 3, బటర్, ఉప్పు, నూనె, నీళ్లు – తగినంత.

తయారుచేసే విధానం: పాన్‌లో ధనియాలు, జీలకర్ర, మిరియాలు, లవంగాలు, ఆవాలు, సోంఫును వేయించాలి. ఎండు మిర్చి, కొబ్బరితో పాటు బిర్యానీ ఆకు కలపాలి. రెండు నిమిషాల తరవాత స్టవ్ కట్టేయాలి. చల్లారాక మిక్సీలో వేసి దబేలి మసాలా తయారుచేసుకోవాలి. ఓ బాణలిలో కాస్త నూనె వేసి, కాస్త చింతపండు చట్నీ, పావు కప్పు నీళ్లు పోసి ఉడికించాలి. రెండు నిమిషాల తరవాత దబేలి మసాలాను కలపాలి. ఆలు ముద్దను కూడా చేర్చి నిమిషం తరవాత స్టవ్ కట్టేయాలి. దీన్నంతా ఓ ప్లేట్‌లోకి తీసుకోవాలి. పైన కొత్తిమీర తరుగు, సేవ్, దానిమ్మ గింజలు వేయాలి. పావును మధ్యలో కట్ చేసి ఓ వైపు గ్రీన్ చట్నీ, మరో వైపు చింత పండు చట్నీ వేసి మధ్యలో దబేలి మిక్సర్‌ను పెట్టి బటర్‌లో రెండు వైపులా దోరగా పావును కాలిస్తే గుజరాతీ దబేలీ సిద్ధం.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో ముందుకు వెళుతూ ప్రజలకు అవగాహన..

## పూజారి తాళ్లూరి జనార్దన్ ను పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరంకనకయ్య, మల్లిబాబు యాదవ్ ..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)

. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తలకు బలమైన గాయాలు తగిలి మానస స్థితి కోల్పోవడంతో పాటు ఎడమ కాలు సగభాగం కోల్పోయిన కామేపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన శిరిడి సాయిబాబా మందిర పూజారి తాళ్లూరి జనార్దన్ ను వారి స్వగృహంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పరామర్శించారు. అతనికి ఎలాంటి సహాయమైనా అందించగలమని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి మరియు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించగలమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న యువకులను ఉద్దేశించి వారు మాట్లాడు తూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ఏప్రిల్ నెల 5 తారీకు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువకుల కు సంబంధిత కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయటం జరుగుతుందని, జూన్ నెలాఖరు నాటికి ఎంపిక కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. అదేవిధంగా బేస్ మట్టం స్థాయిలో ఇండ్లు పూర్తి చేసుకున్న వారికి ప్రతి ఒక్కరికి పారదర్శకంగా, రాజకీయాలు వర్గాలకతీతంగా నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, యలమద్ది నరసింహ రావు,దేరంగుల సీతారాములు, బత్తుల శ్రీను, బండి ఎల్లయ్య, రాయల రమణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలని ప్రారంభించాలి..

**సిపిఐ, రైతు సంఘం డిమాండ్...**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 29 (అక్షరంన్యూస్)

వైరా:: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని వైరా మండల సిపిఐ మరియు తెలంగాణ రైతు సంఘ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ శ్రీనివాస రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం వైరా మండలంలో విపరీతంగా 3500 ఎకరాల భూమిలో మొక్కజొన్న పంటను రైతాంగం సాగు చేసిందని ఇట్టి పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కింటాకి ఒకదానికి మూడు వేల రూపాయలు ధరగా ప్రకటించి డైరెక్ట్ గా రైతుల వద్ద నుండి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని దళారుల చేతిలో పడకుండా రైతులు నష్టపోకుండా కాపాడాలని నేటి మొక్కజొన్నలను దళారులు 19 నుంచి 2100 ధర రూపంలో క్వింటాకి కొనుగోలు చేస్తున్నారని ఈ విధంగా కొనుగోలు చేసినచో రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి వస్తుందని రైతులు వాపోతున్నారు నేటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులపై సిద్ధ శుద్ధి చూపించి మొక్కజొన్నలకు మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మరియు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకెఎస్ నాయకులు కొండా రామకృష్ణ,మూటకొండ, గాంధీ, ఎస్.కె ఖాదర్, గారపాటి అశోక్ మిట్టపల్లి రాఘవరావు, దొబ్బల కృష్ణయ్య, ఎస్కే షరీఫ్ బండారుపల్లి ముత్తయ్య, బండారుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.








## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో ముందుకు వెళుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కోఆర్డినేటర్

## డాక్టర్ పులి అనిల్ కుమార్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 29 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గంలో ఏఐసిసి దేశవ్యాప్త పిలుపులో భాగంగా టిపిసిసి పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు

ముఖ్య కార్యకర్తలను సన్నాహక సమావేశం వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , ఈ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ పులి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ... ఈ భారత దేశంలో జాస్వామ్యం కూని చేయబడి రాచాకుల పాలన సాగుతుందని ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలంటే క్షేత్రస్థాయిలో ఆనాడు స్వతంత్ర ఉద్యమంలో ఎలా అయితే కంకణ బద్ధులై దేశాన్ని సాధించుకున్నారా అదేవిధంగా దేశ నిర్మాణంలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలను చైతన్య పరుస్తూ కాంగ్రెస్

పార్టీ గత స్వాతంత్ర ఉద్యమం లాగా ఈనాడు గ్రామ గ్రామాన గాంధీ సిద్ధాంతాన్ని అనుసరించుకుంటూ ఈ దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే అతి శక్తివంతమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని దేశ నిర్మాణంలో ప్రాణాలు కోల్పోయిన ఎందరో మహానుభావుల ఆశయాలకు అనుగుణంగా ఈనాడు మనం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి అరాచక పాలన నుంచి సుస్థిరమైన

పాలన తీసుకురావడానికి మన వంతుగా మనం గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి దేశస్థాయిలో బలోపేతం చేసే విధంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో ముందుకు వెళుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ

ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉండి మనం ప్రజలకు ఏమైతే సంక్షేమ పథకాలు అందిస్తున్నాము క్షేత్రస్థాయిలో ప్రచారం చేసుకుంటూ రేపు జరగబోయే పరిణామాలను వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపుని చ్చారు...కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## తల్లాడలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 29 (అక్షరంన్యూస్)

రంజాన్ పర్వదినం సందర్భంగా తల్లాడ మండలంలో ముస్లిం సోదరులకు శనివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తల్లాడ పట్టణానికి చెందిన షేక్. అహ్మద్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు షేక్. అక్బర్ , షేక్. ఖదీర్ పాషా వారి కుటుంబసభ్యుల సహకారంతో (అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ) ఆధ్వర్యంలో 500కుటుంబాల ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. తల్లాడ, నారాయణపురం, మల్లవరం, వెంకటాపురం, ఎన్టీఆర్ కాలనీ ముస్లిం సోదరులకు షేక్ అహ్మద్ కుమారుడు అక్బర్ , మనువడు జానీపాషా వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఈ గ్రామాలతో పాటు తల్లాడ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులందరికీ పంపిణీ



చేస్తామన్నారు. ఈ సందర్భంగా తల్లాడ మండల ప్రజలకు వారు ప్రత్యేక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ షేక్ మస్తాన్, నాయర్ సదర్ షేక్ మెహారాజ్, గాలిబు, మజార్, షేక్ యూసుఫ్, ఆయా గ్రామాల ముస్లిం మత పెద్దలు బహుదూర్, కమాల్, ముస్తఫా, సైదా, పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బండివార్ ఇఫ్తార్ పార్టీ అందజేత

మద్నూర్ /మార్చ్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రంలోని జామ మస్జీద్ లో బండివార్ దత్తు లక్ష్మణ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం రోజున సాయంత్రం ముస్లిం సోదరులకు మస్జీద్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించి ఉప వాసాలు ఉన్నా వారికి భోజనాలు పెట్టి స్నేహ బంధాన్ని ఏర్పార్చడం జరిగింది. ఉప వాసం ఇఫ్తార్ సమయంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, హన్మాండ్లు స్వామి, యుత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ యాదవ్, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ (శక్కరగా ), మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్ , మెనూర్ మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, కుషాల్, బండి గోపి ఇఫ్తార్ పార్టీ లో పాల్గొని ముస్లిం సోదరులకు ఖర్జురాలు తినపించడం జరిగింది. మస్జీద్ కమిటీ సభ్యులు వారందరికీ శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. జావీద్ పటేల్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు తమ్ముడు బండి దత్తు లక్ష్మణ్ వారి యొక్క కుటుంబ సభ్యులు ఉపవాసాలు ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం భిన్నత్వంలో ఏకత్వం కు నిదర్శనం అనీ తెలిపారు. మస్జీద్ కమిటీ సభ్యులు





వారందరికీ ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

# సిపిఎం పార్టీ పోరాటంతోనే వరద బాధితుల ఇంటి పన్నుల రద్దు..

- **ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించాలి..**
- **శ్రీకాంత్ , వై విక్రమ్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం మున్నేరుకు వరదలు వచ్చిన కారణంగా రామన్నపేట నుంచి అగ్రహారం వరకు చాలా ప్రాంతాలు నీటి ముంపునకు గురి అయ్యాయని, ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించామని , బాధిత కుటుంబాలకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇప్పివ్వాలని ధర్నా నిర్వహించడం ఫలితంగా కొంతవరకు నష్టపరిహారం ఇప్పించగలిగామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. ఇప్పుడు సిపిఎం పార్టీ ఆందోళన పోరు పోరాటం ఫలితంగా నష్టానికి గురైన వారికి ఇంటి పన్ను రద్దు చేశారని , ఈలోపు ఒకవేళ ఎవరినైనా టాక్స్ కట్టి ఉంటే మరల తిరిగి ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు అని తెలిపారు. కట్టకుంటే తీసుకోమని మున్సిపల్ అధికారులు తెలియజేశారని తెలియజేశారు. ఇలా సానుకూలంగా స్పందించినందుకు మున్సిపల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేశారు సిపిఎం పార్టీ పోరాటం ఫలితంగానే ప్రజలకు లాభం జరిగిందని తెలిపారు అంతేకాకుండా సిపిఎం పార్టీ వరదలు వచ్చిన సందర్భంలో ప్రజలను ఆదుకోవడం కోలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడంలో మంత్రులను కలిసి సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి అనేక సమస్యలు పరిష్కరించిందని ఈ సందర్భంగా అన్నారు అంతేకాకుండా ఎల్ఆర్ఎస్ కి డేట్ కూడా పెంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని ఎల్ఆర్ఎస్ సంబంధించి ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాలని ఎల్ఆర్ఎస్ లో గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వంలో దరఖాస్తులు చేసుకున్న వాటిని అన్నిటినీ పరిష్కరించాలని చెరువు శిఖం భూములు మరియు సమస్యలు ఉన్న భూములను అన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని కానీ వాటిని అమలు చేయటం లో చిత్తశుద్ధి కనిపించడం లేదని దీనిని మేయర్ మరియు మున్సిపల్ కమిషనర్ దీనిపై దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం ఏజబ్బర్, ఎస్ నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనివాసురావు, వజేనేపల్లి శ్రీనువాసురావు,

నర్రా రమేష్, %ాఖ% బేగం, ఎస్ కె ఇమామ్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో సమస్యల పరిష్కారానికి కృషి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 29/అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను ఆల్ కాలనీస్ ఫెడరేషన్ (ఏసీయుఫ్) ఆఫ్ బిజెఎంసి సభ్యులు కలిశారు. ఏసీయుఫ్ అభ్యర్థన మేరకు కెకె-1 కాలనీలో చాలా సంవత్సరాల నుండి పెండింగ్ లో వున్న సిమెంట్ రోడ్డు, పార్క్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. పాత నీటి సమస్యలను తొలగించడానికి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భైరగీగూడ, శ్రీనివాసనగర్, బిజెఎంసిలో వున్న కొత్త నీటి రిజర్వాయర్లు ప్రారంభించడం గురించి చర్చించినట్లు తెలిపారు. వచ్చే వారం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, దానిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఉతెలిపారు. అలాగే శ్రీనివాస్ నగర్ కాలనీలో చాలా సంవత్సరాలుగా నీటి పైపులైన్ వేయడం లేదన్నారు. ఈ విషయాన్ని ఏసీయుఫ్ సభ్యుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే వెంటనే జలమండలి మేనేజర్‌ను తనిఖీ చేసి పని ప్రారంభించమని ఆదేశించారు. ఏసీయుఫ్ సభ్యులు జలమండలి మేనేజర్‌తో కలిసి ఆ కాలనీని తనిఖీ చేశారు. సాయంత్రం పని ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చడనికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ కెకె నగర్ పార్క్ అభివృద్ధి, రోడ్డు సహాయం చేసిన విషయంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, ఏసీయుఫ్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ప్రధాన సలహాదారుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, రాధా కృష్ణ, ఫ్రాన్సిస్, ప్రసాద్ రెడ్డి, హేమ శేఖర్, విజయ్ పద్మనాభన్, మహేందర్ రెడ్డి, శశి రెడ్డి, నర్సింహులు, రవి రాజా, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజెఎంసి వార్షిక బడ్జెట్ రూ.153.90 కోట్లు






రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 29/అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం బడ్జెట్లు కేటాయించుకొని ఆమోదించినట్లు కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర ప్రత్యేక అధికారి పి శ్రీధర్లు తెలిపారు ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన అంచనా బడ్జెట్ సమావేశంలో వారు పాల్గొని బడ్జెట్లు ప్రవేశపెట్టారు అంచనా బడ్జెట్ రూపాయలు 153.90 కోట్లుగా నిర్ణయించామని ఈ మేరకు ఆమోదిస్తున్నట్లు వివరించారు అందులో భాగంగా నెలసరి జీతాలు రూ.8.21 కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణ రూ.15.76 కోట్లు, విద్యుత్ బిల్లులు రూ. 3.88 కోట్లు, హరిత నిధి రూ. 6.36 కోట్లు, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.23.57 కోట్లు, సాధారణ పరిపాలన విభాగంలో వివిధ ఖర్చులు రూ. 3.56 కోట్ల, టౌన్ ప్లానింగ్ విభాగంలో వివిధ ఖర్చులు రూ.0.41 కోట్లు, 1/3 వంతు నిధుల మిగులు వ్యయం రూ. 4.35 కోట్లు, ప్రజా సౌకర్యాల ఖర్చులు రూ.6.83 కోట్లు, వార్డు వారీగా వివిధ అభివృద్ధి పనుల ఖర్చులు రూ. 79.55 కోట్లను కేటాయించుకొని ఆమోదించుకున్నట్లు అధికారులు వివరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేకంగా బడ్జెట్లు కేటాయించుకుని అభివృద్ధిని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు అన్ని విభాగాల అధికారులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డిఈఓలు, ఆర్పీలు, జవాన్లు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మేకప్ ఆర్టిస్ట్ ఆత్మహత్య

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 29/అక్షరం న్యూస్ :

కుటుంబ కలహాలతో మేకప్ ఆర్టిస్ట్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ కు చెందిన మెహందీ ఆర్టిస్ట్ పింకీ గత సంవత్సరం క్రితం అమీష్ లోయ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. కుటుంబ కలహాలు తలెత్తడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నీతో ఉరివేసుకొని బల్వన్మరణానికి పాల్పడింది. దీంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పింకీ మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని మృతికి గల కారణాలపై దృష్టి సారించారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

# ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు..

**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం: తెలుగు నూతన సంవత్సరాది (శ్రీ విశ్వావసు నామ సంవత్సరం) ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సామరస్య ధోరణిలో మెలగాలని సూచించే.. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆరగిద్దాం, పంచాంగ శ్రవణం విని.. అందుకు తగ్గట్టుగా ఏడాది ప్రణాళికను రచించుకుందాం. అని పేర్కొన్నారు..అన్నీ శుభాలే జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు ఎంపీ వద్దిరాజు ఉగాది శుభాకాంక్షలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు.చంద్రమాస పంచాగం ప్రకారం మొదటినెల చైత్రశుద్ధ పాడ్యమి నాడు వసంత రుతువు ప్రారంభాన ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటామని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ రోజున షడ్రుచులు పులుపు,చేదు,తీపి,కారం, ఉప్పు,ఒగరుతో కూడిన పచ్చడిని సేవిస్తూ ఆస్వాదించి ఆనందిస్తామన్నారు.తెలుగు సంవత్సరం ఆరంభం రోజున ఆరు రుచులతో కూడిన పచ్చడిని సేవించడం ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ పర్వదినాన కుటుంబ సభ్యులతో కలిసి భక్తిప్రపత్తులతో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు,పంచాగ శ్రవణం,కవి సమ్మేళనాలలో పాల్గొనడం వల్ల శుభం కలుగుతుందన్నారు.శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో తెలుగు వారందరికి మరిన్ని శుభాలు కలుగాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# నామ్ సానిపల్లె గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం




ఓదెల/పెద్దపల్లి మార్చి29 (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని నామ్ సానిపల్లె గ్రామ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ భవనంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం స్థానిక ఎంపీడీవో టి తిరుపతి ప్రవీణ్ ఇన్స్పెక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారుఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ స్వేచ్ఛా సమానత్వం సోదరి భావం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రెండు గ్లాసుల పద్ధతిని నివారించడం ఎస్సీలను దేవాలయంలోనికి ప్రవేశించడం అదేవిధంగా అంటరానితనం నిర్మూలించడంతోపాటు విందులకు వినోదాల తారతమ్యాలు లేకుండా నిర్వహించుకోవడం కోసం ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు చివరి వారం దళితవాడలో సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టి సబ్ ప్లాంట్ నిధులు సరియైన లబ్ధిదారులకు అందుతున్నా లేదా అనేది తెలుసుకోవడం కోసమే దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా అందరికీ సమానత్వం కలిగించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా బాల కార్మికుల నియంత్రణ అరికట్టాలని సూచించారు ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారుఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతమ్ పంచాయతీ కార్యదర్శి మరియు గంగిశెట్టి. ప్రభాకర్ మరియు గ్రామ పోలీసు అధికారి శంకర్ తోపాటు అంబేద్కర్ సంఘ ప్రతినిధులు సభ్యులు మహిళలు పాల్గొన్నారు

# మెనూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

మద్నూర్ /మార్చ్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేయడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారేపల్లి వార్ గంగారాం తెలిపారు. గ్రామనికి చెందిన వై. అర్చన కు ముఖ్యమంత్రి సహాయ నిధి 44,000(నలభై నాలుగు వేల ) రూపాయల చెక్కు అందించారు. చెక్కు అందుకున్న కుటుంబ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. చెక్కు పంపిణి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూబ్రె సురేష్, కామట్ వార్ సాయిబాబా, అవినాష్, అంకుష్, శంకర్, బొజ్జా బాలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు శ్రీ గాయత్రి మాత ఆలయంలో పంచాంగ శ్రవణం

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 29/అక్షరం న్యూస్ :ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అన్ని మణికొండ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి తెలిపారు. ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. గండిపేట్ మండల పరిధిలోని నెక్నాంపూర్ శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ గాయత్రి మాత దేవాలయంలో శ్రీ విశ్వ వసు నామ ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం ఉండనుందని ఉపేందర్ నాథ్ రెడ్డి తెలిపారు. ఉగాది పర్వదినం రోజున పంచాంగ శ్రవణం చేస్తారు. ప్రతి సంవత్సరం ఉగాదిని చైత్రశుద్ధ పాడ్యమి రోజున జరుపుకుంటారు అన్నారు. భక్తులు విని తరించాలని పిలుపునిచ్చారు. సాయంకాలం 6 గంటలకు పంచాంగ శ్రవణం ఉండనుందన్నారు.



# జాతి పిత మహాత్మా గాంధీ జీ గొప్పతనాన్ని వారి అహింస మార్గాన్ని వివరిస్తూ....

**గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ జీ గా గొప్పతనాన్ని వారి అహింస మార్గాన్ని వివరిస్తూ రాజ్యాంగ నిర్మాత మన హక్కులు మనకు అందించిన... మహానుభావుడు డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్... గురించి ప్రజలకు తెలుపుతూ మతతత్వ పార్టీలపై పోరాటం చేయాలి..**

**సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 29 (అక్షరంన్యూస్) తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుసుకొని ఏఐసీసీ ఆధ్వర్యంలో " జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " కార్యక్రమం గురించి కాంగ్రెస్ నాయకులకు సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశం లో మత విద్వేషాలను రెచ్చ గొడుతూ, మానవ హక్కులను కలరాస్తున్న బీజేపీ లాంటి పార్టీ ఆగడాలను తిప్పికొడుతూ, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ జీ గా గొప్పతనాన్ని వారి అహింస మార్గాన్ని మరియు రాజ్యాంగ నిర్మాత మన హక్కులు మనకు అందించిన మహానుభావుడు డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ గురించి ప్రజలకు తెలుపుతూ మతతత్వ పార్టీలపై పోరాటం చేయాలని తెలియజేశారు... ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, దూండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి,వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీను,జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటిక కిరణ్ కుమార్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్ ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంజయ్య, కె.వి వెంకటేశ్వరరావు, ఎస్కే జమాల్,తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ పాల్గొన్నారు.

# బిసి అభ్యర్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ లో ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ ...

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 29 (అక్షరంన్యూస్) హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ ద్వారా బిసి అభ్యర్థులకు బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రెనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రెనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తరువాత ప్రైవేటు బ్యాంకుల్లో ప్లేస్మెంట్ కల్పించడం జరుగుతుందని, డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు వున్న బిసి అభ్యర్థులు ఏప్రిల్ 8లోగా ఆన్ లైన్ లో %ఎఎఫ్.ప్రఎఎబిఐం.ఎఎఅఠీఎఠీవ.ఎప్పవ.ప్రఠీఆ.అఆ% నందు తమ దరఖాస్తును సమర్పించాలని, పై శిక్షణ కార్యక్రమానికి బీసీ అభ్యర్థులకు ఏప్రిల్ 12న ఆన్ లైన్ ట్రెనింగ్ టెస్ట్ ను ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తారని, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారని, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతంలో 2 లక్షలు లోపు ఉండాలని, మరిన్ని వివరాలకు 040-29303130 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టాలీవుడ్‌లో వరుస సినిమాలతో కీర్తిసురేష్ బిజీబిజీ

భోళా శంకర్ వచ్చి రెండేళ్లు కావొస్తుంది.. ఇప్పటి వరకు మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కీర్తి సురేష్, దానికి ముందు దసరాలో నానితో నటించారీమె. ఈ సినిమాలో వెన్నెల పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత ఆఫర్స్ కూడా బాగానే వచ్చాయి. కానీ తమిళం, హిందీపైనే ఎక్కువగా ఫోకస్ చేసారు కీర్తి. తాజాగా మళ్లీ ఈమె చూపులు టాలీవుడ్‌పై పడుతున్నాయి. కీర్తి సురేష్ ఓకే అనాలే గానీ తెలుగులో ఈమెకు అవకాశాల కొరత ఎప్పుడూ రాలేదు. కాకపోతే చాలా సెలెక్టివ్‌గా కథలు ఎంచుకుంటారు కీర్తి. పైగా పెళ్లి హడావిడి, బాలీవుడ్ డెబ్యూ ఇవన్నీ ఉండేసరికి తెలియకుండానే తెలుగులో భారీ బ్రేక్ వచ్చేసింది. దీన్ని ఒకేసారి తీర్చేయాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. అందుకే రెండు తెలుగు సినిమాలు సైన్ చేసినట్లు తెలుస్తుంది. కీర్తి సురేష్ నటిస్తున్న రివాల్వర్ రీటా, కన్నివేది త్వరలోనే విడుదల కానున్నాయి. వీటితో పాటు మలయాళంలో టొవినో థామస్‌తో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే హిందీలో రణబీర్ కపూర్ సినిమాలోనూ ఆఫర్ వచ్చినట్లు టాక్. ఇవన్నీ ఉండగానే.. తాజాగా తెలుగులో నితిన్, విజయ్ దేవరకొండ సినిమాల్లో కీర్తికి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. నితిన్ హీరోగా వేణు తెరకెక్కించబోయే ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే విజయ్ దేవరకొండ, రవికిరణ్ కోలా రౌడీ జనార్ధనలోనూ ఈ భామే హీరోయిన్. ఈ రెండూ దిల్ రాజే నిర్మించబోతున్నారు.

# వివాదంలో 'ఎల్ 2 ఎంపురాన్'



**హిందీ వ్యతిరేక చిత్రంగా పేర్కొన్న ఆర్ఎస్ఎస్**

స్టార్ నటుడు మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ఎల్ 2 ఎంపురాన్' చిత్రం వివాదంలో చిక్కుకున్నది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఈ మూవీని హిందూ వ్యతిరేక చిత్రంగా అభివర్ణించింది. కాంగ్రెస్ ఈ చిత్రానికి మద్దతు ప్రకటించగా.. బీజేపీ మాత్రం మిన్నకుండిపోయింది. ఎంపురాన్ చిత్రం ఈ నెల 27న విడుదలైన విషయం తెలిసిందే. ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్నది. మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఎల్ 2 ఎంపురాన్‌పై ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శలు గుప్పించింది. ఆర్ఎస్ఎస్ మౌత్ పీస్ ఆర్గనైజర్‌లో ప్రచురించిన కథనం ప్రకారం.. ఈ చిత్రం 2002 గోద్రా అల్లర్ల నేపథ్యాన్ని ఉపయోగించి హిందూ వ్యతిరేక రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకువస్తుందని ఆరోపించింది. ఈ మూవీ స్టోరీ హిందువులను కించపరచడమే కాకుండా.. ప్రత్యేకంగా హిందూ అనుకూల రాజకీయ భావజాలాలను లక్ష్యంగా చేసుకుంటుందని విమర్శించింది. ఈ సినిమా హిందూ వ్యతిరేక, బీజేపీ వ్యతిరేక కథనాన్ని వ్యాప్తి చేయడానికి ఒక మాధ్యమమని.. వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారంటూ మండిపడింది. భారతదేశంతో సహా ఉపఖండంలో జరుగుతున్న మారణహోమం మధ్య హిందువులను విలన్లుగా చిత్రీకరించే హిందూ వ్యతిరేక ప్రచార చిత్రం ఎంపురాన్ అంటూ మండిపడింది. బీజేపీ కేరళ ప్రధాన కార్యదర్శి పీ సుధీర్ మాట్లాడుతూ ఈ మూవీ తన దారిలో వెళ్తుందని.. పార్టీ సైతం తన పని తాను చేసుకుంటుందన్నారు. ఈ సినిమాతోనూ పార్టీ ప్రభావితం కాదని.. సంఘ్‌కు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచే హక్కు ఉందని.. అది మంచి చిత్రమా? లేదా? అన్నది నిర్ణయించుకునే హక్కు ప్రేక్షకులకు ఉందని పేర్కొంది. కేరళ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కూటతిల్ మూవీకి మద్దతు ప్రకటించారు. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి నిరాధారమైన అబద్ధాలు, మతపరమైన ద్వేషాలతో కూడిన చిత్రాలకు భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థించే వ్యక్తులు ఇప్పుడు ఎంపురాన్‌ను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మూవీని నిర్మించిన నిర్మాత పురస్కారానికి అర్హుడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి దివంగత కొడియేరి బాలకృష్ణన్ కుమారుడు, నటుడు బినీష్ కొడియేరి పేర్కొన్నారు.

# బాధల్లో మేముంటే..మీకు రీల్సా ?

**సోషల్ మీడియా వేదికగా కిచ్చా సుదీప్ కూతురు కామెంట్స్**

నటుడు కిచ్చాసుదీప్ తల్లి సరోజా సంజీవ్ ఆదివారం కన్నుమూశారు. బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె మరణంపై కిచ్చా సుదీప్ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. సుదీప్ కుమార్తె శాన్వీ కూడా తన ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. అంత్యక్రియల్లో మీడియా వ్యవహరించిన తీరుపై శాన్వీ ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు దారుణంగా ప్రవర్తించారన్నారు. నాయనమ్మతో దిగిన ఫొటోను పంచుకున్న శాన్వీ 'నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటా' అని క్యాప్షన్ పెట్టారు. వారి బాధకంటే రీల్స్‌కు ప్రాధాన్యమిచ్చిన కొందరు వ్యక్తులు అంత్యక్రియలకు ఎలా అంతరాయం కలిగించారో వివరించారు. 'నాయనమ్మను కోల్పోయిన దుఃఖంలో ఉంటే.. కొందరు వ్యక్తులు నా మొహంపై కెమెరాలు పెట్టారు. బాధతో ఉన్న వ్యక్తిపై ఇంత అమానుషంగా ప్రవర్తిస్తారని నాకు ఇప్పటి వరకు తెలియదు. వారి కారణంగా నేను నాయనమ్మకు సరైన సెండాఫ్ ఇవ్వలేకపోయాను. నాన్నతో కూడా వారు అలానే ప్రవర్తించారు. ఆయన ఏడుస్తుంటే.. జనాలు ఆయన్ని నెట్టేశారు. కొందరు ఆయన మీద పడి లాగడం మొదలుపెట్టారు. మరికొందరు ఆయన్ని ఫొటోలు తీశారు. వారికి రీల్స్‌పై ఉన్న శ్రద్ధ మరొకరి భావోద్వేగా లను అర్థంచేసుకోవడంలో లేదు' అని శాన్వీ రాసుకొచ్చారు. తన తల్లి మరణాన్ని గుర్తుచేసుకుంటూ సుదీప్ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'ఇన్నిరోజులూ మానిషి రూపంలో నా పక్కన తిరిగిన దేవత మా అమ్మ. ఆమె నా గురువు. నా మొదటి అభిమాని. నేను ఎలా నటించినా ఇష్టపడేది. ఇప్పుడు ఆమె ఓ అందమైన జ్ఞాపకం మాత్రమే. 24 గంటల్లో అంతా మారిపోయింది. నేను అనుభవిస్తున్న బాధను వ్యక్తపరచడానికి మాటలు రావడం లేదు. ఆమె లేదనే విషయాన్ని నేనింకా అంగీకరించలేకపోతున్నా. ఇకపై నాకు 'గుడ్ మార్నింగ్ కన్నా' అనే మెసేజ్ రాదు. శు క్రవారం చివరిసారి మెసేజ్ పెట్టింది. శనివారం బిగ్‌బాస్ షూటింగ్‌లో ఉన్నప్పుడు ఆమె ఆసుపత్రిలో చేరినట్టు ఫోన్ వచ్చింది. డాక్టర్లతో మాట్లాడి షో వేదికపైకి వెళ్లాను. మనసులో ఎంత బాధ ఉన్నా షూటింగ్ చేశా. షూటింగ్ అయిపోయాక ఆసుపత్రికి వెళ్లేసరికి ఆమెను వెంటిలేటర్‌పై ఉంచారు. ఆమె స్పృహలో ఉన్నప్పుడు చూడలేకపోయాను. ఆదివారం ఉదయం ఆమె శాశ్వతంగా దూరమైంది. చూస్తుండగానే కొన్ని గంటల్లో అంతా మారిపోయింది. నేను షూటింగ్‌కు వెళ్తున్నప్పుడు నన్ను హత్తుకొని జాగ్రత్తలు చెప్పిన మా అమ్మ.. కొన్ని గంటల్లోనే లోకాన్ని విడిచి వెళ్లిపోయింది' అని కిచ్చా సుదీప్ తన బాధను వ్యక్తం చేశారు.


# సోషల్ మీడియాలో మంత్రగత్తెల వ్యాఖ్యలు

**మహిళల స్వేచ్ఛా స్ఫూర్తి అంటూ కంగనా కామెంట్స్**

విలక్షణమైన నటన, వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడు సోషల్ మీడియాలో కంగనా రనౌత్.. హల్ చల్ చేస్తుంటారు. ప్రభాస్ ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకి పరిచయమైనా కంగనా బాలీవుడ్ చిత్రాలతో, పొలిటికల్ కామెంట్స్ తో అందరికి పరిచయమే. ప్రస్తుతం ఆమె నటించి దర్శక నిర్మాతగా వ్యవహరించిన 'ఎమర్జెన్సీ' చిత్రం విడుదలకు సంబంధించిన వివాదం నడుస్తుండగా, ఆమె మరో పోస్ట్ తో వార్తల్లో నిలిచారు. మరో వైపు దీనికి స్టార్ హీరోయిన్ సమంత కూడా మద్దతు తెలిపింది. తాజాగా ఒక సోషల్ మీడియా వినియోగదారుడు 'మంత్రగత్తెలకు భయపడద్దు.. వారిని కాల్చిన వారికి భయపడండి' అంటూ పోస్ట్ చేయగా అది వైరల్ అయ్యింది. ఈ పోస్ట్ రిప్లైగా కంగనా ఒక పోస్ట్ ని కోట్ చేసింది. 'మంత్రగత్తెలు తమ ఉన్నత స్వభావానికి, అంతర్ దృష్టికి ప్రసిద్ధి. వారు స్వేచ్ఛా స్ఫూర్తితో అనుసంధానించబడిన మహిళలు. లొంగని సంకల్ప శక్తి , హద్దులను ఛేదించాలనే అనియంత్రిత కోరికతో ఉంటారు. రహస్యంగా భయపడే పంజరంలో ఉన్నవారిని శపించబడిన వారిని బెదిరించే విచ్. ప్రతిభావంతులైన వ్యక్తులకు కొన్ని దుష్ట శక్తులు ఉన్నాయని వారిని విశ్వసిస్తారు. దుఃఖం చాలా రూపాల్లో ఉంది. అసూయ అనేది అన్నింటికంటే దయనీయమైనది. మీరు అసూయపడాలని లేదా ప్రేరణ పొందాలని ఏదో ఒకటి ఎంచుకోవచ్చు.. కానీ తెలివిగా ఎంపిక చేసుకోండి.. ప్రేరణ పొందాలని ఎంచుకునే వారు తదుపరి ఎంపికల్లో విజయం సాధిస్తారు. పంజరాన్ని విచ్ఛిన్నం చేసి విముక్తి పొందండి. ఇలాగే నేనొక మంత్రగత్తె' అని కంగనా రాసుకొచ్చింది. దీనికి హీరోయిన్ సమంత మద్దతు తెలుపుతూ.. తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ప్రకటించింది. ప్రస్తుతం ఆమె నటించి దర్శక నిర్మాతగా వ్యవహరించిన ఎమర్జెన్సీ చిత్రం విడుదలకు సంబంధించిన వివాదం నడుస్తోంది. సెన్సార్ పరంగా ఇబ్బందులు నెలకొన్న విషయం తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో ఒక నిర్ణయానికి రావాలని ముంబై హైకోర్టు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఇటీవల ఆదేశించింది. దీంతో ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా చిక్కులు తొలగలేదని భావిస్తున్నారు.

# రిలేషన్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టం : విజయ్‌వర్మ

మొన్నటివరకు ప్రేమపక్షుల్లా విహరించిన మిల్కీ బ్యూటీ తమన్నా, నటుడు విజయ్ వర్మ రిలేషన్‌కి ఫుల్‌స్టాప్ పడిందని కొద్ది రోజులుగా జోరుగా చర్చ నడుస్తుంది. ఇక వారిద్దరు కలిసి ఉండలేరని, ఎవరి దారులు వారు చూసుకున్నారంటూ కూడా ప్రచారం జరిగింది. ఈ సమయంలో విజయ్ వర్మ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రిలేషన్‌షిప్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టమైన పని. దాన్ని ఐస్‌క్రీమ్ తిన్నట్లుగా ఆస్వాదించాలి. అప్పుడే సంతోషంగా ఉంటాము. సంతోషాన్ని కాదు బాధ, కోపం, చిరాకు.. ఇలా ప్రతి అంశాన్ని స్వీకరిస్తూ ముందుకుపోతేనే జీవితం బాగుంటుంది. మరోవైపు ఒక బంధాన్ని సంతోషంగా మార్చుకొనే సమయంలో ఎలాంటి పరిస్థితులనైనా స్వీకరించాల్సి ఉంటుందని విజయ్ వర్మ అన్నారు. ఇటీవల తమన్నా- విజయ్ వర్మ బ్రేకప్‌కి సంబంధించి కూడా అనేక ప్రచారాలు నడిచాయి. ఆ సమయంలో ఓ వేదికపై తమన్నా ప్రేమ గురించి మాట్లాడారు. నిస్వార్థమైన ప్రేమను నేను నమ్ముతాను. ప్రేమను ఎప్పుడైతే వ్యాపార లావాదేవీగా చూడటం మొదలుపెడతామో అప్పుడే సమస్యలు ఉత్పన్నమవుతాయి అని ఓపెన్‌గా చెప్పుకొచ్చింది. తాను రిలేషన్‌లో ఉన్నప్పుడు కన్నా లేనప్పుడే చాలా ఆనందంగా ఉన్నాను. భాగస్వామి విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇబ్బందులు తప్పవు అని కూడా తమన్నా హెచ్చరించింది. విజయ్ వర్మ, తమన్నా దాదాపు రెండేళ్లు చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. కాని ఇటీవల తమన్నా, వర్మలు జంటగా కనిపించడమే లేదు. ఏ కార్యక్రమానికైనా విడివిడిగానే హాజరవుతుండడంతో అందరిలో అనేక అనుమానాలు కలిగాయి. ఈ మధ్య రవీనా టాండన్ నివాసంలో జరిగిన హోలీ వేడుకల్లోనూ తమన్నా ఒంటరిగానే పాల్గొన్నారు.విజయ్ వర్మ సపరేట్‌గా వచ్చారు. సెలబ్రేషన్స్ కూడా విడివిడిగానే జరుపుకున్నారు. ఇక 2023లో విడుదలైన 'లస్ట్ స్టోరీస్ 2'లో తమన్నా, విజయ్ వర్మ నటించారు. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అప్పటి నుండి ఇద్దరు చాలా అన్యోన్యంగా ఉంటూ కలిసి తిరిగారు. కాని ఈ మధ్య మాత్రం ఎక్కడా ఇద్దరు కలిసున్న ఫొటోలు కూడా లేవు. దీంతో ఈ జంట నిజంగా విడిపోయారని ప్రచారం మొదలైంది.



# నెం.9లో తాపీగా బ్యాటింగ్ కు ధోనీ

### ధోనీనీ ఏకిపారేస్తున్న సోషల్ మీడియా



17 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై చిరకాల ప్రత్యర్థి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమిని చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముఖ్యంగా అసలు గెలిచేందుకు పోరాటం చేయకుండా, ఓటమి అంతరాన్ని తగ్గించడానికి ఆడటంపై మండిపడుతున్నారు. ఇక మాజీ కెప్టెన్, వెటరన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 197 పరుగుల టార్గెట్ ఛేదనలో 100 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన దశలో బ్యాటింగ్ కి రాకపోవడంపై మండిపడుతున్నారు. ఈ మ్యాచ్ లో 13వ ఓవర్లో శివమ్ దూబే ఔట్ కాగా, అప్పుడంతా ధోనీ బ్యాటింగ్ కి వస్తాడని అంతా ఎదురు చూశారు. అయితే అనూహ్యంగా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బ్యాటింగ్ కు వచ్చాడు. దీనిపై అందరూ విస్మయానికి గురయ్యారు. ఇక 16వ ఓవర్లో అశ్విన్ ఔటవడంతో అప్పుడు నెం.9లో తాపీగా ధోనీ బ్యాటింగ్ కు వచ్చాడు. దీనిపైనే ధోనీనీ ఏకిపారేస్తున్నారు. ధోనీ కెరీర్ లో ఇది అత్యంత లో పాయింట్ అని, ఇంతకన్నా అతను రిటైర్ అయితే మేలని సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. మరికొంతమంది ఫ్యాన్స్ సీఎస్కే ప్రణాళికలపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కీలకమైన మ్యాచ్ లో పవర్ ప్లేలో మూడు వికెట్లు పడిపోగానే, గెలుపు కోసం ప్రయత్నించకపోవడం, ధోనీని నెం.9లో ఆడించడం తదితర అంశాలపై ఏకి పారేస్తున్నారు. ఇక తనపై తనకు నమ్మకం లేకనే ధోనీ నెం.9లో బ్యాటింగ్ కు వస్తున్నాడా..? అని ప్రశ్నిస్తున్నారు. మరికొంతమంది సందట్లో సడేమియా అన్నట్లు కేవలం హైప్, టికెట్లు అమ్ముకోవడం కోసమే ధోనీకి జట్టులో చోటు కల్పిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఏదేమైనా ఆర్సీబీని చిత్తుగా ఓడించడాన్ని చూద్దామని ఆశగా స్టేడియంలోకి వచ్చిన సీఎస్కే ఫ్యాన్స్ కు ఆర్సీబీనే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. ఇక స్టేడియంలో కొంతమంది సీఎస్కే అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎరుపు రంగులో గల లాలీపాప్ లు ప్రదర్శిస్తూ, ఆర్సీబీ ప్లేయర్లను వెక్కిరించారు. ప్రతి సంవత్సరం ఈ సాలా కప్ నమ్ దే అంటూ ఆర్సీబీ ఫ్యాన్స్ తమ జట్టును ఉత్తేజపరుస్తూ ఉంటారు. దానికి కౌంటర్ గా మీకు కప్పు రాదు, లాలీపాపే గతి అంటూ వ్యంగంగా ఏడిపించేందుకు సీఎస్కే ఫ్యాన్స్ ఇలా చేశారు. అయితే చేపాక్ గడ్డపై 17 ఏళ్ల తర్వాత సీఎస్కేను ఓడించి ఆర్సీబీ ఘనంగా ఈ వెక్కిరింపులను తిప్పికొట్టింది. అలాగే సీజన్లో రెండో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్ లో నిలిచింది. శుక్రవారం టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 196 పరుగులు చేసింది. రజత్ పతిదార్ కెప్టెన్స్ ఇన్నింగ్స్ (32 బంతుల్లో 51)తో స్టన్నింగ్ ఫిఫ్టీ చేశాడు. నూర్ అహ్మద్ మూడు వికెట్లతో సత్తా చాటి, పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. అనంతరం చెన్నై ఛేదనలో చేతులెత్తేసింది. ఓవర్లన్నీ ఆడి.. 8 వికెట్లకు 146 పరుగులు చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర (31 బంతుల్లో 41, 5 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. జోష్ హేజిల్ వుడ్ 3 వికెట్లతో సత్తా చాటాడు.

# పూరన్ కు స్వేచ్ఛ ఇవ్వాలనుకున్నాం

### లక్నో కెప్టెన్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు



ఐపీఎల్ 2025 సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. తొలి మ్యాచులో దిల్లీ క్యాపిటల్స్‌పై గెలుపునకు దగ్గరకు వెళ్లి స్వీయ తప్పిదాలతో ఓడిపోయిన లక్నో.. తమ రెండో పోరులో మాత్రం అద్భుతమైన ఆటతీరు కనబరిచి సత్తా చాటింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. శార్దూల్ ఠాకూర్ బంతితో, పూరన్ బ్యాటుతో విజృంభించడంతో.. బలమైన సన్‌రైజర్స్‌కు అంతే బలంగా షాక్ తగిలింది. ఫలితంగా ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మాచులో 5 వికెట్ల తేడాతో లక్నో గెలిచింది.లక్నో జట్టులో మహ్మద్ షమి (1/37), ఇన్నింగ్స్ రెండో ఓవర్లో ఓపెనర్ మార్‌క్రమ్ (1) ఔటవడం తప్పితే.. మిగతావాళ్లు అద్భుతం చేశారు. సన్‌రైజర్స్ 200లోపే ఆలౌటైన పిచ్‌పై లక్నో చెలరేగిపోయింది. పూరన్ పూనకం వచ్చినట్టు ఊగిపోతూ బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదాడు. మిచె మార్ష్ కూడా చెలరేగి ఆడాడు. దీంతో 7.3 ఓవర్లలోనే ఆ జట్టు 100 పరుగుల మార్క్ ను టచ్ చేసింది. అయితే పూరన్ పరుగుల తుఫాన్‌ను కమిన్స్ (2/29) అడ్డుకున్నాడు. అతడి బౌలింగ్ లో పూరన్ ఎల్బీగా వెనుదిరిగాడు. దీంతో మార్ష్‌తో కలిసి రెండో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. కమిన్స్ తర్వాతి ఓవర్లోనే మార్ష్ ఔటయ్యాడు. అయినా అప్పటికే లక్నో లక్ష్యానికి చేరువై విజయాన్ని అందుకుంది. అనంతరం పంత్ (15) త్వరగానే ఔటయ్యాడు. సమద్ (8 బంతుల్లో 22 నాటౌట్‌బీ 2ఐ4, 2ఐ6), మిల్లర్ (13 నాటౌట్) మ్యాచును ముగించారు.మ్యాచ్ అనంతరం విజయానికి గల కారణాన్ని లక్నో కెప్టెన్ పంత్ ఆనందం వ్యక్తం చేశాడు. గెలిచినప్పుడు అతిగా స్పందించి, ఓడినప్పుడు నిరాశ చెందనని చెప్పాడు. "అమ్మయ్య, ఇప్పుడు పెద్ద ప్రశాంతంగా ఉంది. అయితే ఒక జట్టుగా మేము ఎప్పుడూ ఎలా రాణించాలనే దానిపై దృష్టి పెడటాం. గెలిచినప్పుడు అతిగా ఆనందించకూడదు, ఓడిపోయినప్పుడు తీవ్రంగా నిరాశ చెందకూడదు. జట్టుగా మేము నియంత్రించలేని విషయాలపై ఆలోచించడం కన్నా, మా నియంత్రణలో ఉన్న విషయాలపైనే దృష్టి పెట్టాలి అని నా మెంటార్ చెప్పారు. అదే నేను చేశాను. ప్రిన్స్ వేసిన బంతి చాలా బాగా ఉంది. అద్భుతంగా బౌలిగ్ చేశాడు. అలాగే ఠాకూర్ కూడా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. పూరన్ కు మేము స్వేచ్ఛ ఇవ్వాలనుకున్నాం. ఒక బ్యాటర్ మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు అతడికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. అతడు మా కోసం అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మొత్తం జట్టు క్రమంగా సమిష్టిగా రాణిస్తూ, మెరుగవుతోంది. ఇప్పటివరకు మా ఉత్తమ ప్రదర్శన ఇవ్వలేకపోయినా, గెలిచినందుకు సంతోషంగా ఉంది." అని పంత్ పేర్కొన్నాడు.

# లక్నోపై హైదరాబాద్ ఓటమికి కారణమేంటి?

ఐపీఎల్ 2025 సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తమ రెండు మ్యాచులో లక్నో సూపర్ జెయింట్ చేతిలో ఘోర పరాభవం ఎదుర్కొంది. మార్చి 27వ తేదీన హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచులో హైదరాబాద్ అభిమానులు పెట్టుకున్న ఆశలన్నీ అడియాసలు అయ్యాయి. ఈ మ్యాచులో టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ బౌలింగ్ ఎంచుకున్నారు. హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు మాత్రమే చేసింది. హైదరాబాద్ బ్యాటింగ్ ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడాడు. 47 పరుగులు చేశాడు. షార్ధూల్ ఠాకూర్ వేసిన వరుస దెబ్బలతో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ త్వరగా ఔట్ అయ్యారు. హెన్రిచ్ క్లాసెస్, నితిష్ కుమార్ రెడ్డి లు కొంత వరకు ఆదుకున్నప్పటికీ..లక్నో బౌలర్లు, ముఖ్యంగా షార్ధూల్ ఠాకూర్ వారిని కట్టడి చేశారు. చివరిలో అనికేత్ వర్మ వేడిగా ఆడి స్కోరును 190కి తీసుకువచ్చాడు. కానీ ఇది లక్నోను ఆపేందుకు సరిపోలేదు. 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నికోలస్ పూరన్ 26 బంతుల్లో 70 పరుగులు, మిచెల్ మార్ష్ 31 బంతుల్లో 52 పరుగులు చేశారు. కేవలం 16.1 ఓవర్లోనే విజయాన్ని అందుకుంది లక్నో. పూరన్ 6 ఫోర్లు, 6 సిక్సర్లతో చెలరేగిపోయాడు. మార్ష్ కూడా బాగా రాణించాడు. చివరిలో అబ్దుల్ సమద్ కూడా బాగానే రాణించాడు. హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 3 వికెట్లు తీసినా లక్నోను కట్టడి చేయలేకపోయాడు. కాగా ఈ ఓటమితో హైదరాబాద్ ఫ్యాన్స్ నిరాశకు లోనయ్యారు. ఏకంగా 300 పరుగుల టార్గెట్ పెట్టుకున్నారు. కానీ హైదరాబాద్ జట్టు 200కూడా చేయకపోవడంతో అభిమానుల్లో నిరాశ కనిపించింది. ఈ జట్టుపై హైప్ ఎక్కువైపోవడం కూడా సమస్యగా మారిందనే చెప్పవచ్చు. అంతకుముందు మ్యాచులో రాజస్థాన్ రాయల్స్ పై 286 స్కోర్ చేసిన హైదరాబాద్ అదే జోరును ఇక్కడ కొనసాగించలేదు.




### వేర్వేరు ప్రాంతాల్లో ఉగాది

బాసర,మార్చి29 భారతీయ పండగల పరమార్థమే వేరు. కాలమానం ప్రకారం, ప్రకృతికి దగ్గరగా పండగల పరమార్థం ఉంటుంది.ఉగాది పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు.




# రామ్‌మందిర్ వాచ్‌ను ధరించిన సల్మాన్

### అభ్యంతరం వ్యక్తం చేసిన ముస్లిం సంఘాలు

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సికిందర్ సినిమా ఆదివారం (మార్చి 30) విడుదల కానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా సల్మాన్ ఖాన్ ఇటీవల ప్రత్యేక గడియారం ధరించి పోజులిచ్చాడు. ఈ గడియారం 'రామ జన్మభూమి ఎడిషన్' కు సంబంధించినది. ఇది సల్మాన్ అభిమానుల దృష్టిని బాగా ఆకర్షించింది. అదే సమయంలో వివాదాస్పదమూ అయ్యింది. సల్మాన్ రామ జన్మభూమి వాచ్ ధరించడంపై ముస్లిం సంఘాలు మండిపడుతున్నాయి. సల్మాన్ తప్పుచేశాడని, క్షమాపణ చెప్పాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విషయం గురించి సోషల్ మీడియాలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. 'సల్మాన్ ఖాన్ రామమందిరానికి సంబంధించిన వాచ్‌ను ధరించాడు. ముస్లింగా ఉన్నప్పుడు అలాంటి గడియారాన్ని ధరించడం హరామ్' అని ఆల్ ఇండియా ముస్లిం జమాత్‌కు చెందిన మౌలానా షాహబుద్దీన్ రజ్వీ సల్మాన్ పై విమర్శలు చేశారు. 'సల్మాన్ ఖాన్ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న వ్యక్తి. ఆయనకు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. కానీ అతను ఓ ముస్లిం. మరి, ఇలాంటి వాచ్ ధరించడం సరైనదేనా? అది సల్మాన్ ఖాన్ అయినా లేదా మరే ఇతర ముస్లిం అయినా రామమందిరాన్ని లేదా మరే ఇతర ముస్లిమేతర అంశాలను ప్రచారం చేస్తే, అది చట్టవిరుద్ధం. దానిని హరామ్ గా పరిగణిస్తారు. షరియా సూత్రాలను పాటించాలని నేను సల్మాన్ ఖాన్‌ను కోరుతున్నాను" అని మౌలానా రజ్వీ డిమాండ్ చేశారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609